# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL


## అంతరిక్షంలో 'భారత్ మాతా కీ జై'..
## శుభాంశు శుక్లాతో మాట్లాడిన ప్రధాని మోదీ!





సంపుటి : 09 సంచిక : 171 పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం- 29 - జూన్- 2025


## ఏపీలో వచ్చే 3 రోజుల వాతావరణం ఇలా..



తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. రెండు రాష్ట్రాలలోనూ వర్షాలతో వాగులు ఉప్పొంగుతున్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయి.

**వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు :**

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం:- ఈరోజు,రేపు, ఎల్లుండి:- తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, ఈదురు గాలులు గంటకు 40-50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. మిగతా..2లో

## పాకిస్తాన్‌లో ఆకస్మిక వరదలు..18 మంది గల్లంతు..

పెద్ద పెద్ద నదులు పొంగి పోవడంతో ఊర్లను వరదలు ముంచెత్తాయి.

ఈ వరదల్లో జనాలు కొట్టుకుపోతున్న వీడియో అందరి గుండెల్ని పిండేస్తుంది.

మిగతావారిని గాలిస్తున్నారు.

మొత్తం 80 మంది సర్చ్ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.



పాకిస్తాన్‌లో కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, నదులు పొంగి పొర్లుతున్నాయి. పెద్ద పెద్ద నదులు పొంగి పోవడంతో ఊర్లను వరదలు ముంచెత్తాయి. మిగతా..2లో

## మీడియా సంస్థలపై కేటీఆర్ ఫైర్..
# చట్టపరమైన చర్యలకు సిద్ధం

- కొన్ని మీడియా సంస్థలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- తనపై, పార్టీపై విషం కక్కుతున్నారని తీవ్ర ఆరోపణలు
- అందరిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టమైన హెచ్చరిక
- వ్యక్తిత్వ హననంతో కుటుంబం, మిత్రులు ఆవేదన చెందుతున్నారని వెల్లడి
- ఈ దాడుల వెనుక ఎవరున్నారో తనకు తెలుసన్న కేటీఆర్
- భౌతిక దాడికి ఆస్కారం లేదన్న కేటీఆర్



హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొన్ని మీడియా సంస్థలు, జర్నలిస్టుల వ్యవహారశైలిపై తీవ్రంగా మండిపడ్డారు. తనపై, తమ పార్టీ నాయకత్వంపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కొన్ని నెలలుగా కొందరు వ్యక్తులు జర్నలిస్టుల ముసుగులో తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పదేపదే ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "జర్నలిస్టుల ముసుగులో కొందరు దుర్మార్గులు మిగతా..2లో

## నియోజకవర్గాల పునర్విభజన..
# సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

**రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం**

- అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.
- భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరిచారు.
- ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.
- హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు.




మిగతాది 2లో

హైదరాబాద్: 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. ఇవాళ(శనివారం) పీజేఆర్ ఫ్లైఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.

## మహా న్యూస్ ఛానల్ పై దాడి
# ఖండించిన చంద్రబాబు, పవన్?

- మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై దాడి
- ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదని సీఎం అభిప్రాయపడ్డారు.
- ఖండించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్
- హైదరాబాద్ లోని ఛానల్ కార్యాలయంపై దుండగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణమని
- మహా టీవీ హెడ్ ఆఫీసుపై దాడిని మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు.



అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని సీఎం చంద్రబాబు ఖండించారు. హైదరాబాద్?లోని ఛానల్ కార్యాలయంపై దుండుగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదని సీఎం అభిప్రాయపడ్డారు. బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదని ప్రజలు, సమాజం దీన్ని ఆమోదించరని స్పష్టం చేశారు. మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు సీఎం చంద్రబాబు సంఘీభావం ప్రకటించారు. మిగతా..2లో

## స్మార్ట్ పోలీసింగ్‌తో నేరాలకు అడ్డుకట్ట
# హోంమంత్రి అనిత

- ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ టెక్నాలజీ వినియోగంలో ముందంజలో ఉందని హోం మంత్రి అనిత ప్రశంసించారు.
- ఎక్కడ నేరం జరిగినా, ట్రాఫిక్ స్తంభించినా, అసాంఘిక శక్తుల అడ్డాలను టెక్నాలజీ ద్వారా గుర్తించి చర్యలు తీసుకుంటున్నారని అనిత తెలిపారు.
- ప్రపంచం మొత్తం మన చేతిలోనే ఉంటుందని సీఎం చంద్రబాబు చెబుతారని గుర్తుచేశారు.
- ఆపదలో ఉన్న వారు వాట్సాప్ నెంబర్‌కు ఒక్క మెసేజ్ చేస్తే పోలీసులు వెంటనే అప్రమత్తం అవుతారని హోంమంత్రి అనిత చెప్పుకొచ్చారు.



విజయవాడ: మహిళల రక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. నేడు శక్తి యాప్ ద్వారా మహిళలకు భద్రత, భరోసా ఇస్తున్నామని ఉద్ఘాటించారు. మొబైల్ మన చేతిలో ఉంటే.. ప్రపంచం మొత్తం మన చేతిలోనే ఉంటుందని సీఎం చంద్రబాబు చెబుతారని గుర్తుచేశారు. అదే మొబైల్‌ను మనకు రక్షణగా, అస్త్రంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇవాళ(శనివారం) విజయవాడ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సురక్ష 360 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొని మాట్లాడారు. ఆపదలో ఉన్న వారు వాట్సాప్ నెంబర్‌కు ఒక్క మెసేజ్ చేస్తే పోలీసులు వెంటనే అప్రమత్తం అవుతారని హోంమంత్రి అనిత చెప్పుకొచ్చారు. సీసీ కెమెరాల ద్వారా ఏపీలో నేరాల సంఖ్య తగ్గిందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ టెక్నాలజీ వినియోగంలో మిగతా..2లో

# పాకిస్థాన్ బుద్ధి మారదు..

**మళ్లీ టెర్రరిస్టుల లాంఛ్ ప్యాడ్స్‌ను నిర్మిస్తున్న దాయాది దేశం..**




- ఎన్ని దాడులు చేసినా, ఎంత నష్టం వాటిల్లినా పాకిస్థాన్ తన బుద్ధి మాత్రం మార్చుకోదు.
- భారత్‌పై విషం కక్కడాన్ని మానుకోదు.
- ఉగ్రవాదం విషయంలో భారత్ చేతిలో చావుదెబ్బ తిన్నప్పటికీ పాక్ తన తీరును మార్చుకోవడం లేదు.
- ఉగ్రవాదాన్ని పెంచి పోషించడంలో వెనకడుగు వేయడం లేదు.

ఢిల్లి : ఎన్ని దాడులు చేసినా, ఎంత నష్టం వాటిల్లినా పాకిస్థాన్ తన బుద్ధిని మాత్రం మార్చుకోవడం లేదు. భారత్‌పై విషం కక్కడాన్ని మానుకోదు. ఉగ్రవాదం విషయంలో భారత్ చేతిలో చావుదెబ్బ తిన్నప్పటికీ పాక్ తన తీరును మార్చుకోవడం లేదు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించడంలో వెనకడుగు వేయడం లేదు. ఆపరేషన్ సిందూర్ లో దెబ్బతిన్న టెర్రరిస్ట్ లాంఛ్ ప్యాడ్స్‌ను పాకిస్థాన్ మళ్లీ తిరిగి నిర్మిస్తున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ ప్రతికారం తీర్చుకుంది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలు, ట్రైనింగ్

## కేంద్రమంత్రి అమిత్ షా ఇందూరు పర్యటనకు భారీ బందోబస్తు



- కేంద్ర బలగాలు, రాష్ట్ర పోలీసు బలగాలు కొద్ది రోజుల ముందు నుంచే నగరంలో హోంమంత్రి అమిత్ షా పర్యటించనున్న ప్రాంతాలను తమ అధీనంలోకి తీసుకున్నారు.
- పోలీసు బలగాలు బైనాక్యూలర్ తో అనుక్షణం పర్యవేక్షణ కొనసాగిస్తారని సీపీ సాయి చైతన్య వెల్లడించారు. మిగతా..2లో

## కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని
## భ్రష్టు పట్టించారు.. మంత్రి ఉత్తమ్ ఫైర్



హైదరాబాద్: పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. ఇవాళ(శనివారం) జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే

- ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్టులపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.
- ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.
- కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు.
- కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు.

# స్మార్ట్ పోలీసింగ్‌తో నేరాలకు

# అడ్డుకట్ట: హోంమంత్రి అనిత

మొదటి పేజి తరువాయి

ముందంజలో ఉందని ప్రశంసించారు. ఎక్కడ నేరం జరిగినా, ట్రాఫిక్ స్తంభించినా.. అసాంఘిక శక్తుల అడ్డాలను టెక్నాలజీ ద్వారా గుర్తించి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అస్త్రం యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తున్నారని చెప్పారు. నేడు పోలీసింగ్ అనేది ప్రజలకు చాలా చేరువ అవుతుందని తెలిపారు హోంమంత్రి అనిత. మోడల్ పోలీస్ స్టేషన్‌ను ఎన్టీఆర్ జిల్లా మొత్తం విస్తరించాలని హోంమంత్రి అనిత సూచించారు. సురక్ష యాప్, సురక్ష డివైస్ వల్ల ప్రజలకు ఎంతో మంచి జరుగుతోందని ఉద్ఘాటించారు. ఏపీలో ఇటీవల ఆన్‌లైన్ మోసాలు కూడా బాగా పెరిగాయని చెప్పారు. ప్రజలు కూడా అజ్ఞాత వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దని కోరారు. ఇలాంటి మోసాలను కూడా అరికట్టేందుకు టెక్నాలజీ ద్వారా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. ప్రజల భద్రత కోసం ఏపీ పోలీస్‌శాఖ, తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. స్మార్ట్ పోలీసింగ్, ఇన్విజిబుల్ పోలీసింగ్‌తో నేరాలకు అడ్డుకట్ట వేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో వీఐపీ, వీవీఐపీలు ఎక్కువగా ఉంటే భద్రత చాలా అవసరమని తెలిపారు. డ్రోన్లు, సీసీ కెమెరాలతో ఎక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరిగిన అడ్డుకట్ట వేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# మీడియా సంస్థలపై కేటీఆర్ ఫైర్..

# చట్టపరమైన చర్యలకు సిద్ధం

మొదటి పేజి తరువాయి

గత కొన్ని నెలలుగా నాపైనా, మా పార్టీ నాయకత్వంపైనా విషం చిమ్ముతున్నారు" అని ఆయన అన్నారు. ఇలాంటి వారి అభిప్రాయాలను, ఉనికిని తాను ఏమాత్రం ఖాతరు చేయనని ఆయన తేల్చి చెప్పారు. అయితే, ఈ నిరంతర వ్యక్తిగత దూషణల వల్ల తన కుటుంబ సభ్యులు, స్నేహితులు, పార్టీ సహచరులు మానసికంగా వేదనకు గురవుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగానే తాను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నానని ఆయన తెలిపారు. ఇలాంటి రాతలు రాస్తున్న ప్రతి ఒక్కరిపై కేసులు పెడతానని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల వెనుక ఎవరున్నారనే విషయంపై కూడా కేటీఆర్ స్పందించారు. "ఈ వ్యవస్థీకృత దాడుల వెనుక ఎవరున్నారో నాకు తెలుసు. వారిని కూడా తగిన విధంగా ఎదుర్కొంటాను" అని ఆయన స్పష్టం చేశారు.

### ప్రజాస్వామ్యంలో భౌతిక దాడికి ఆస్కారం లేదు

మహా న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడి ఘటన నేపథ్యంలో కేటీఆర్ స్పందిస్తూ, ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఆస్కారం లేదని అన్నారు.

# పాకిస్థాన్ బుద్ధి మారదు..

మొదటి పేజి తరువాయి

భారత్ దాడి వల్ల పాక్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలు, టెర్రరిస్ట్ లాంఛ్ ప్యాడ్స్ దారుణంగా దెబ్బతిన్నాయి. దాదాపుగా తుడిచిపెట్టుకుపోయాయి. ఇంత జరిగినా పాక్ బుద్ధి తెచ్చుకోలేదు. భారత్ దాడిలో దెబ్బతిన్న ఉగ్రస్థావరాలను పాక్ తిరిగి నిర్మిస్తోందని భారత్ నిఘా వర్గాలకు సమాచారం అందినట్టు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ దాడుల సమయంలో ధ్వంసమైన టెర్రరిస్ట్ లాంఛ్‌ప్యాడ్స్, శిక్షణా శిబిరాలను పాక్ పునర్నిర్మిస్తున్నట్టు కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టాయి. పాకిస్థాన్ సైన్యం, ఆ దేశ గూఢచార సంస్థ ఐఎస్ఐ కలిసి ఉగ్రవాద ట్రైనింగ్ క్యాంపులను, పీఓకేలో ఉగ్రవాదుల కోసం మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నట్టు సమాచారం. నియంత్రణ రేఖ వెంబడి ఉన్న దట్టమైన అడవుల్లో భారత రాడార్, ఉపగ్రహాలు గుర్తించలేని విధంగా హైటెక్ ఉగ్ర శిబిరాలను పాక్ నిర్మిస్తోందట. ఈ సమాచారంతో కేంద్ర నిఘా వర్గాలు అప్రమత్తమయ్యాయి.

# ఏపీలో వచ్చే 3 రోజుల వాతావరణం ఇలా..

మొదటి పేజి తరువాయి

### దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్:-

తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 3 0 - 40 కి.మీ. వేగం వీచే అవకాశం ఉంది.

### రాయలసీమ:-

తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40-50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

### తెలంగాణ వర్షాలు ఇలా..

తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కురుస్తున్న వర్షాలతో వాగులు ఉప్పొంగుతున్నాయి. భోరజ్ మండలంలోని తర్నం వాగుకు వరద పోటెత్తుతోంది. తాత్కాలిక వంతెన పూర్తిగా జలమయం కావడంతో జైనాథ్, బేల, మహారాష్ట్ర వైపు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో సీరాల, సాంగి మీదుగా వాహనాలను దారి మళ్లిస్తున్నారు. సిరికొండ మండలంలో చిక్‌మాన్ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. నిర్మల్‌లో గడ్డెన్న వాగు ప్రాజెక్ట్‌కు పెద్దఎత్తున వరద నీరు చేరింది. భైంసా పట్టణంతో పాటు డివిజన్ వ్యాప్తంగా ముసురు పట్టి వాన కురవడంతో పంటలకు జీవం పోసినట్లయింది. వర్షం కారణంగా పత్తి, సోయా పంటలకు మొలకలు వస్తాయని ఆశిస్తున్నారు రైతులు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి సింగరేణి ప్రాంతంలో ఏకధాటిగా పడుతున్న వర్షంతో 18 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగింది. వర్షం కారణంగా లక్షా 20 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులు నిలిచిపోయాయి. ఎగువ కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణమ్మ పరుగులు పెడుతోంది. ఈ సీజన్‌లో తొలిసారిగా జూరాల ప్రాజెక్టుకు లక్ష క్యూసెక్కుల మేర వరద వచ్చిచేరింది. 12 గేట్లు ఎత్తి దిగువకు వదిలేస్తున్నారు. సరిగ్గా ఇదే సమయంలో జూరాల ప్రాజెక్టులో గేట్లు ప్రమాదకరంగా మారాయి. 9వ నెంబర్ గేటు రోప్ పూర్తిగా తెగిపోయింది.

# పాకిస్తాన్‌లో ఆకస్మిక వరదలు..18 మంది గల్లంతు..


మొదటి పేజి తరువాయి

ఆకస్మిక వరదల్లో చిక్కుకుని ఎంతోమంది మృత్యువాత పడ్డారు. మరికొంతమంది గల్లంతయ్యారు. దీనికి సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ ప్రాంతంలో ఊళ్లను అకస్మాత్తుగా వరదలు ముంచెత్తాయి. ఈ వరదల్లో జనాలు కొట్టుకుపోతున్న వీడియో అందరి గుండెల్ని పిండేస్తుంది. దీనికి సంబంధించిన ఒక వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న వీడియోలో ఒక కుటుంబానికి చెందిన 18మంది ఒకేసారి వరదల్లో గల్లంతవుతారు. ఈ వీడియో చూసిన ప్రతిఒక్కరూ అయ్యో అంటూ కామెంట్లు పెడుతున్నారు. అయితే వీరంతా పర్యాటక ప్రాంతానికి వచ్చారని తెలుస్తోంది. నది మధ్యలో ఉండటం వల్ల ఒక్కసారి వరదల్లో కొట్టుకుపోయారని అర్థం అవుతోంది. వరదలు వస్తున్నప్పుడు బయటకు వచ్చే దారి వీరికి కనిపించలేదు. అందుకే నీటిలో కొట్టుకుపోయారు. గల్లంతైన వారిలో9 మంది మృతదేహాలను రెస్క్యూ సిబ్బంది వెలికి తీసారు. మిగతావారిని గాలిస్తున్నారు. మొత్తం 80 మంది సర్చ్ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. స్థానికుల సమాచారం మేరకు ఈ వరదలో ఇంకా చాలామంది ఉన్నట్లు తెలుస్తోంది. నదులు పొంగి పొర్లడం వల్ల వరదలు ఒక్కసారిగా ఊళ్ల మీదకు వస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. ముందస్తు హెచ్చరికలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మహా న్యూస్ ఛానల్ పై దాడి

# - ఖండించిన చంద్రబాబు, పవన్?

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్?లో మీడియా ఛానల్?పై జరిగిన దాడిని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఖండించారు. మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై దాడి గర్హనీయమని అన్నారు. మీడియాలో ప్రసారమయ్యే వార్తలు, కథనాలపై అభ్యంతరాలుంటే చట్టపరమైన మార్గాల్లో స్పందించాలి కానీ అందుకు భిన్నంగా దాడులకు పాల్పడటం సమంజసం కాదని పవన్ మండిపడ్డారు. మీడియా ఛానల్ పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు తప్పనిసరిగా ఖండించాలన్నారు. దాడికి బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. మహా టీవీ హెడ్ ఆఫీసుపై దాడిని మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. ప్రజావాణి వినిపించే మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే పరిగణించాలని తేల్చిచెప్పారు. మహా టీవీపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నానని అన్నారు. కథనాలు, ప్రసారాల పట్ల అభ్యంతరాలు ఉంటే తెలియజేయొచ్చు కదా అని గుర్తు చేశారు. ఇటువంటి దాడులు మంచిది కాదని మండిపడ్డారు. మహా యాజమాన్యానికి లోకేశ్ సంఘీభావం తెలిపారు.

# నియోజకవర్గాల పునర్విభజన..

# సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల ఫ్లైఓవర్‌ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో నుంచి కొండాపూర్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టింది. పీజేఆర్ ఫ్లైఓవర్‌తో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. పీజేఆర్ ఫ్లైఓవర్‌ని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. గతంలో హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కేంద్రం సహకరించడం లేదు

'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు. ఆటోలు కూడా , ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. %చీ% కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

# కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారు.. మంత్రి ఉత్తమ్ ఫైర్

మొదటి పేజి తరువాయి




కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రేన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. 4 టీఎంసీల నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నెట్టెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నెట్టెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నెట్టెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

### జూరాల ప్రాజెక్ట్‌పై తప్పుడు ప్రచారం: మంత్రి వాకిటి శ్రీహరి

వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన.. వారు నమ్మరని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# కేంద్రమంత్రి అమిత్ షా ఇందూరు పర్యటనకు భారీ బందోబస్తు

మొదటి పేజి తరువాయి



నిజామాబాద్ జూన్ 28: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవంతో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆదివారం జిల్లాకు రానున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన కోసం పోలీసులు మునుపెన్నడూ లేనంతగా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. కేంద్ర బలగాలు, రాష్ట్ర పోలీసు బలగాలు కొద్ది రోజుల ముందు నుంచే నగరంలో హోంమంత్రి అమిత్ షా పర్యటించనున్న ప్రాంతాలను తమ అధీనంలోకి తీసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ఏరియా డామినేషన్ నిర్వహించారు. కేంద్ర బలగాల సమన్వయంతో పాటు ఆక్టోపస్, గ్రేహౌండ్స్, స్నైపర్ టీంలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పోతరాజు సాయి చైతన్య తెలిపారు. అమిత్ షా పర్యటన సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయన పర్యటించే రూట్లో ఎక్కడికక్కడ పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని, పోలీసు బలగాలు బైనాక్యులర్ తో అనుక్షణం పర్యవేక్షణ కొనసాగిస్తారని సీపీ సాయి చైతన్య వెల్లడించారు.

### పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ తో జల్లెడ పట్టి..

జిల్లాలోని స్పెషల్ పార్టీల టీమ్స్, బి.డి టీమ్స్, డాగ్ స్క్వాడ్స్ లతో బస్టాండ్స్, రైల్వే స్టేషన్స్ కల్వర్టులు రోడ్లు మొదలగు ప్రదేశాలలో నిశితంగా తనిఖీలు నిర్వహించి ఏరియా డామినేషన్ చేసినట్లు సీపీ తెలిపారు. గత వారం రోజుల నుంచి నగరంలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్ట్ లలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యఅతిథి హోంమంత్రి అమిత్ షా పర్యటించే ప్రాంతాల్లోని అన్ని చోట్ల, చుట్టుపక్కల ఇళ్లల్లో కూడా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించినట్లు సీపీ పేర్కొన్నారు. జిల్లా పోలీసు శాఖ అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేస్తూ, అమిత్ షా పర్యటించనున్న 10 కి.మీ వరకు ఆయా ప్రాంతాలను పూర్తిగా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని రకాల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అమిత్ షా పర్యటించే ప్రాంతాల్లోని ప్రతి ఇంట్లో ఎవ్వరినీ కొత్తవారిని రానివ్వవద్దని ఇంటి యజమానులకు చెప్పడం జరిగిందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కానీ, వస్తువులు కానీ కనపడితే వెంటనే డయల్ 100 కు, లేదంటే మీ స్థానిక పోలీసులకు సమాచారం అందించడమో చేయాలని సీపీ సాయిచైతన్య నగర పౌరులకు సూచించారు.

### తుది దశకు తెలంగాణ కొత్త అధ్యక్షుడి ఎన్నిక.. ఆ ఇద్దరి మధ్యే పోటీ..?

### 1300 మందితో భారీ బందోబస్తు

అమిత్ షా పర్యటన నేపథ్యంలో ఆదిలాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, నిర్మల్, మెదక్ ,సిద్దిపేట, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుంచి పోలీస్ సిబ్బంది, టి.ఎస్.ఎస్.పి బెటాలియన్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహణ కోసం దాదాపు 1300 మందితో ఏర్పాట్లు చేయడం జరిగిందని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. ఈ పర్యటన సందర్భంగా మొదటి నుండి చివరి వరకు దారి పోడువున " సి.సి కెమెరాలు, డ్రోన్ కెమెరాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వీటితో పాటు బైనాక్యూలర్లతో కూడా పర్యటనను పూర్తిగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. పాత నేరస్తులపై నిఘాను పటిష్టం చేసామన్నారు. అమిత్ షా పర్యటన సందర్భంగా ట్రాఫిక్ సిబ్బందికి, బందోబస్తులో ఉన్న పోలీస్

# 'రోదసి యాత్ర నాది మాత్రమే కాదు- దేశం మొత్తానిది'

# - అంతరిక్షం నుంచి ప్రధాని మోదీతో శుభాంశు

### అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుభాంశు శుక్లా- మాట్లాడిన ప్రధాని మోదీ




ఢిల్లి : అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంభాషించారు. ఐఎస్ఎస్‌కు చేరుకోవడం గర్వంగా ఉందని శుక్లా అన్నారు. అలాగే తాను సురక్షితంగా ఉన్నట్లు మోదీకి తెలిపారు. శుభాంశు శుక్లాతో ప్రధాని సంభాషణ జరుపుతుండగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లో భారత్ మాతా కీ జై నినాదం మోగింది. మోదీ : మీరు మాతృభూమి నుంచి దూరంగా ఉండొచ్చు. కానీ భారతీయుల హృదయాలకు దగ్గరగా ఉన్నారు. మీ పేరులోనే శుభం ఉంది. మీ యాత్ర కొత్తయుగానికి శుభారంభం. ఈ సమయంలో మేమిద్దరం మాత్రమే మాట్లాడుకుంటున్నాం. కానీ 140 కోట్ల మంది భారతీయుల భావాలు కూడా నాతో ఉన్నాయి. నా గొంతులో భారతీయుల ఉత్సాహం ఉంది. అంతరిక్షంలో భారతీయ జెండాను ఎగురవేసినందుకు మీకు నా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ముందుగా ఇది చెప్పండి. అక్కడ అంతా బాగా ఉందా? మీ ఆరోగ్యం బాగుందా? శుభాంశు శుక్లా : ప్రధానమంత్రి జీ, 140 కోట్ల మంది భారతీయులకు శుభాకాంక్షలు తెలిపినందుకు ధన్యవాదాలు. మీ అందరి ప్రేమ, ఆశీర్వాదాలతో నేను ఇక్కడ క్షేమంగా, సురక్షితంగా ఉన్నాను. ఇక్కడ చాలా బాగుంది. ఇది ఒక కొత్త అనుభవం. ఈ యాత్ర నాది మాత్రమే కాదు. ఇది దేశం మ్నొత్తం ప్రయాణం. మీ నాయకత్వంలో నేటి భారత్ కలలను సాకారం చేసుకోవటానికి అనేక అవకాశాలు కల్పిస్తోంది. ఇది నాకు పెద్ద అవకాశం. దేశానికి ప్రాతినిధ్యం వహించడం నాకు చాలా గర్వంగా ఉంది. మోదీ : రోదసిలో మీరు ఏన్నో పరిశోధనలు చేస్తున్నారు? రాబోయే రోజుల్లో వ్యవసాయం, ఆరోగ్యానికి మేలు చేసే ప్రయోగం ఏదైనా ఉందా? శుభాంశు: గర్వంగా చెప్పగలను. మొదటిసారి భారతీయ శాస్త్రవేత్తలు ఏడు వినూత్న పరిశోధనలకు రూపకల్పన చేశారు. వాటిని ఐఎస్ఎస్‌కు తీసుకొచ్చాను. మ్నొదటి పరిశోధనను మూల కణాలపై చేపట్టాల్సి ఉంది. అంతరిక్షంలో గురుత్వాకర్షణ శక్తి ఉండదు. తద్వారా కండరాల క్షీణత చోటు చేసుకుంటుంది. ప్రత్యేక పదార్థం తీసుకోవడం ద్వారా కండరాల క్షీణతను నిలువరించటం లేదా వాయిదా వేయటంపై నా పరిశోధన కేంద్రీకృతం అవుతుంది. కండరాల క్షీణతతో భూమిపైనా బాధపడే వృద్ధులకు ఈ ప్రత్యేక పదార్థం ఉపయోగపడుతుందేమో పరీక్షిస్తాం. రెండోది మైక్రో స్థాయిలోని గ్రోత్ ప్రయోగం. మైక్రో లెవల్స్ చాలా చిన్నగా ఉంటాయి. కానీ అవి చాలా పోషకాలతో కూడినవి. ఇక్కడ వాటి వృద్ధిని చూస్తే ఆ ప్రక్రియను అనుసరిస్తే పెద్దమొత్తంలో అభివృద్ధి చేసి పోషకాలు అందించవచ్చు. ఇది ఆహార భద్రతకు కూడా ఉపకరిస్తుంది. మోదీ: శుభాంశు అంతరిక్షానికి వెళ్లిన మీరు మ్నొట్టమ్నొదటి భారతీయుడు. మీరు చాలా కష్టపడ్డారు. ఎక్కువ శిక్షణ తీసుకొని వెళ్లారు. మీరు ఇప్పుడు నిజంగా అంతరిక్షంలో ఉన్నారు. అక్కడి పరిస్థితులు ఎంత భిన్నంగా ఉన్నాయి. వాటిని ఎలా స్వీకరించారు? శుక్లా: ప్రధాన మంత్రి జీ ఇక్కడ అన్నీ భిన్నంగా ఉన్నాయి. ఏడాది శిక్షణ తీసుకున్నాను. మ్నొత్తం వ్యవస్థల గురించి తెలుసు. మ్నొత్తం ప్రక్రియ గురించి తెలుసు. ప్రయోగాల గురించి తెలుసు. కానీ ఇక్కడి రాగానే ఆకస్మాత్తుగా మ్నొత్తం మారిపోయింది. ఎందుకంటే మన శరీరం గ్రావిటీకి అలవాటుపడింది. ఇక్కడ మైక్రో గ్రావిటీ ఉంది. చిన్నచిన్న పనులు కూడా చాలా కష్టమవుతుంది. ఇప్పుడు మీతో మాట్లాడుతున్నప్పుడు నా కాళ్లను కట్టుకున్నాను. లేదంటే నేను పైకి వెళ్లిపోతాను. నీళ్లు తాగాలన్నా, నడవాలన్నా, అన్నింటి కంటే పడుకోవడం చాలా కష్టం. మీరు గోడ మీద, భూమీ మీద పడుకుంటాం. శిక్షణ బాగుంది. కానీ మారిన వాతావరణానికి అలవాటు పడడానికి ఒకటి రెండు రోజులు పడుతుంది.

# సంపాదకీయం

## అతిథి ఆచార్యులపై అసత్య ప్రచారం

వర్సిటీల ప్రక్షాళన ఇలా మొదలుకావాలి! శీర్షికన జూన్ 13న ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన డాక్టర్ వినయ్ కుమార్ వ్యాసానికి ఇది ప్రతిస్పందన. ఒక రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కావడానికి అవసరమైన అర్హతల కంటే కూడా అతిథి ఆచార్యులుగా పనిచేయడానికి ఎక్కువ అంతర్జాతీయ అర్హతల్ని వ్యాసకర్త ప్రతిపాదించారు.

అతిథి ఆచార్యులపై అసత్య ప్రచారం

'వర్సిటీల ప్రక్షాళన ఇలా మొదలుకావాలి!' శీర్షికన జూన్ 13న ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన డాక్టర్ వినయ్ కుమార్ వ్యాసానికి ఇది ప్రతిస్పందన. ఒక రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కావడానికి అవసరమైన అర్హతల కంటే కూడా అతిథి ఆచార్యులుగా పనిచేయడానికి ఎక్కువ అంతర్జాతీయ అర్హతల్ని వ్యాసకర్త ప్రతిపాదించారు. విశ్వవిద్యాలయాల్లో గెస్ట్ ఫ్యాకల్టీ వయస్సు ఎక్కువగా ఉండటానికి కారణం పీహెచ్‌డీ ప్రవేశాలు అకడమిక్ క్యాలండర్ ప్రకారం జరగకపోవడం. ప్రవేశాల నుంచి పీహెచ్‌డీ ప్రదానాల వరకు ఐదు, ఆరేళ్ళ కాలం పడుతోంది. ఆ తర్వాత రెండు నుంచి ఐదేళ్ళ వరకు పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ చేసే అవకాశం ఉంది. దీంతో వీరి వయస్సు 40కి పైబడుతుంది. ఆ తర్వాత ఉద్యోగ ప్రకటనలు లేక టీచింగ్ వృత్తి మీద ఆసక్తితో ఏ గెస్ట్ ఫాకల్టీగానో చేరతారు. మరి కొంతమంది ప్రైవేటు కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో చేరతారు. వాళ్ళు కూడా తిరిగి ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగాల గురించి ఎదురు చూస్తుంటారు. ఏభ్కై శాతానికి పైగా గెస్ట్ ఫ్యాకల్టీ 2018లో ఏపీపీఎస్సీ నిర్వహించిన అసిస్టెంట్ ప్రొఫెసర్స్ స్క్రీనింగ్ టెస్ట్‌లో క్వాలిఫై అయ్యారు. అతిథి ఆచార్యులు వారు బోధించే సబెక్టును ఇంగ్లీషులో ఉపన్యసించగలరు. వారు పీజీ పరీక్షలు, థీసిస్, పరిశోధనా పత్రాలను ఇంగ్లీషులోనే ప్రచురించి పీహెచ్‌డీ పొందారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆంధ్రుల ఆత్మగౌరవంలో నుంచి, ఆంధ్రుల అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి అవతరించింది. ఇంగ్లీషురాని ఎక్కువ దేశాల విద్యార్థులకు అతిథి ఆచార్యులే ఇంగ్లీషు నేర్పిస్తున్నారు. తరగతి గదిలో అతిథి అధ్యాపకులు కొంత సమయం ప్రాంతీయ భాషలో కూడా బోధన చేయాల్సి ఉంటుంది. జాతీయ విద్యావిధానం%-%2020 ప్రాదేశిక భాషల వినియోగాన్ని ఉన్నత విద్యలో ప్రోత్సహిస్తోంది. ఇది బహుభాషలను అభివృద్ధి చేసే ప్రభుత్వ నిర్ణయం. డాక్టర్ వినయ్‌కుమార్ విదేశీ విద్యార్థులకు సంబంధించి కొన్ని ఆరోపణలు చేశారు. అవి నిజం కాదు. విదేశీ విద్యార్థులు కాపీ చేయరు, చేసే వారి గురించి పట్టించుకోరు. వారి సొంత విషయాల మీద తప్ప ఇతర విషయాల మీద ఫిర్యాదు చేయరు. ఇక, గెస్ట్ ఫ్యాకల్టీ కాపీలు రాయిస్తున్నారనే విషయానికి రుజువుల్లేవు. ఇంగ్లీషేతర భాషలు బోధించే అతిథి అధ్యాపకులు ఇంగ్లీషులో పాఠం చెప్పాల్సిన అవసరం లేదు. ఇంగ్లీషులో పరిశోధనా పత్రాలు రాయాల్సిన అవసరం లేదు. జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ సబ్జెక్టులు బోధించే అతిథి అధ్యాపకులు స్థానిక విద్యార్థులకు తెలుగులో కూడా బోధించాలి. ఎందుకంటే కోస్తా, ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల విద్యార్థులు 80 శాతం తెలుగు పత్రికల్లో, ఛానళ్లలో పనిచేస్తున్నారు. వీరికి పత్రికాభాష, ప్రసార మాధ్యమాల భాష తెలుగులోనే చెప్పాలి. అంతేగాక రిపోర్టింగ్, ఎడిటింగ్ విషయంలోనూ స్థానిక భాష నేర్పాల్సి ఉంటుంది. అవసరమైతే మాండలిక పదజాలం, జాతీయాలు, యాస గురించి చెప్పాల్సి ఉంటుంది. పీజీ, పీహెచ్‌డీ చేసే సమయంలో ప్రతి అతిథి ఆచార్యుడు చాలా విద్యాసంస్థల్ని, ప్రదేశాల్ని సందర్శిస్తారు. అలా సందర్శించకపోయినా శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, కృత్రిమమేథ ఎంతగానో అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో ఫోటోలు, వీడియోలు చూడొచ్చు. ఆయా విద్యాసంస్థల గురించి చదివి తెలుసుకోవచ్చు. ఇక, లక్షల రూపాయల్లో జీతాలు పొందే ఆచార్యులు విదేశాలు వెళ్ళి అంతర్జాతీయ సెమినార్లలో పత్రసమర్పణ చేస్తారు. అందుకు తగిన అధికారిక వెసులుబాటు, రాయితీలు కూడా ఉన్నాయి. నెలవారీ జీతాల్లేని అతిథి అధ్యాపకులు విదేశాలే కాదు, దేశీయంగా ఇతర నగరాలకి వెళ్ళి పత్రసమర్పణ చేయడం కూడా కష్టం. ప్రజాస్వామ్య రాజకీయాల్లో అన్ని రంగాల్లో నాయకుల ప్రమేయం అనివార్యం. ప్రతిభావంతులకు అన్యాయం జరిగినప్పుడు రాజకీయ నాయకుల ప్రమేయంతోనే బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది. నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ ప్రమేయంతో శాశ్వత బదిలీలు జరిగితే అది నేరం అవుతుంది. తర్వాత ఈ నిర్ణయాలు న్యాయస్థానాలకు ఎక్కి, విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠ వీధిన పడుతుంది. ఈ కోవకు చెందినదే డాక్టర్ వినయ్‌కుమార్ బదిలీ కూడా. చరిత్రాత్మక ఎయిడెడ్ వ్యవస్థ రాజకీయకుట్రతోనే కుప్పకూలింది. అందుకే కూటమి ప్రభుత్వం ఆ తప్పిదాన్ని సరిచేసింది. అతిథి అధ్యాపకుల్లో వంద శాతం మందికీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు అర్హతలు ఉన్నాయి. 80 శాతం మంది నెట్ పరీక్షలో అర్హత, పీహెచ్‌డీ, పోస్ట్ డాక్టోరల్, పబ్లికేషన్లు ఉన్నాయి. మిగతావారికి కొంతమందికి నెట్ అర్హత, పీహెచ్‌డీ ఉన్నాయి. సేజ్, రౌట్లెడ్, స్ప్రింగర్ జర్నల్స్‌లో ప్రచురణలు విదేశాల్లో ప్రొఫెసర్లు కావడానికి అవసరం. యూజీసీ మార్గదర్శకాలు%-%2025ను అనుసరించి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగాలు చేయడానికి యూజీసీ కేర్ జర్నల్స్ సరిపోతాయి.

## దారి మరిచిన ఎస్‌సీవో!





ఆర్భాటంగా ఏర్పడటం, ఘనంగా లక్ష్యాలు చాటుకోవటం, కీలక సమయాల్లో మొహం చాటేయటం ప్రాంతీయ సహకార సంస్థలకు అలవాటుగా మారింది. సంక్షుభిత ప్రపంచంలో సమస్యలు రావటం సహజమే అయినా, దేశాల మధ్య తలెత్తే విభేదాలు అలాంటి సంస్థల ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఆ సంస్థల వల్ల ఉద్రిక్తతలు ఉపశమిస్తాయనుకోవటం అమాయకత్వమని రుజువు చేస్తున్నాయి. సరిగ్గా 24 ఏళ్ల క్రితం ఆవిర్భవించిన షాంఘై సహకార సంస్థ (ఎస్-సీవో) అవస్థ అలాగే ఉంది. ఆ సంస్థ రక్షణ మంత్రుల స్థాయి శిఖరాగ్ర సదస్సు రెండు రోజులు జరిగి గురువారం చైనాలోని చింగ్‌దావ్‌లో ముగిశాక విడుదల కావాల్సిన ఉమ్మడి ప్రకటన భారత్ కారణంగా మూలన పడింది. ఆ ప్రకటనపై సంతకం చేసేందుకు మన రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించటంతో చేసేదేమీ లేక ఉమ్మడి ప్రకటన ఆలోచనే విరమించుకున్నారు. ఈ సదస్సుకు మన దేశంతోపాటు చైనా, రష్యా, పాకిస్తాన్, ఇరాన్, కిర్గిజ్ రిపబ్లిక్, కజఖ్‌స్తాన్ తదితర దేశాల రక్షణమంత్రులు హాజర య్యారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనటం ఎలా అనే అంశంపై సదస్సు జరిగింది. ఎస్‌సీవో 2001లో షాంఘైలో ఏర్పడినప్పుడు అది అందరిలో ఆశలు రేకెత్తించింది. ఎందుకంటే మధ్య ఆసియా దేశాల భద్రత, అభివృద్ధిపైనే ప్రధానంగా కేంద్రీకరిస్తామని సంస్థ తెలిపింది. భారత్, చైనాల మధ్య ఏనాటి నుంచో సరిహద్దు వివాదాలున్నాయి. ఇక పాకిస్తాన్ నాలుగు దశాబ్దాలుగా సరిహద్దు చొరబాట్లను ప్రేరేపిస్తూ ఉగ్రవాద ఘటనలకు పాల్పడుతోంది. ఈ నేపథ్యంలో ఎస్‌సీవో వల్ల చైనా, పాక్‌లతో ఉన్న సమస్యలకు ఒక పరిష్కారం దొరుకుతుందన్న ఆశ ఉండేది. 2005 నుంచి మన దేశం పరిశీలక హోదాలో సదస్సులకు హాజరవుతూ వచ్చింది. 2017లో రష్యా అధినేత పుతిన్ చొరవతో భారత్ పూర్తి స్థాయి సభ్యదేశమైంది. కానీ, సభ్య దేశాల వ్యవహార శైలి దేని దారి దానిదే! ఎస్‌సీవో స్థాపనలో కీలక పాత్ర పోషించిన చైనాయే 2020 జూన్‌లో వాస్తవాధీన రేఖ(ఎల్ఏసీ)వద్ద చొరబాటు యత్నం చేసింది. చైనా సైన్యం రాళ్లతో, కర్రలతో, రాడ్లతో దాడి చేసి 21 మంది మన జవాన్ల ప్రాణాలు తీసింది. అంతకుముందూ, ఆ తర్వాతా చైనా తీరు అదే. తాజా శిఖరాగ్ర సదస్సులో విభేదాలకు దారితీసిన అంశం ఆశ్చర్యం కలిగిస్తుంది. మొన్న మార్చిలో పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) మిలిటెంట్లు జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును హైజాక్ చేసి పలువురు పాక్ సైనికులను హతమార్చారు. పాక్ సైన్యం కూడా ప్రతీకార దాడికి దిగి ఆ ఘటనలో పాల్గొన్న మిలిటెంట్లలో అత్యధికుల్ని కాల్చిచంపింది. ఆ మరుసటి నెలలో కశ్మీర్‌లోని పెహల్‌గామ్‌లో పాక్ నుంచి వచ్చిన ఉగ్రవాదులు నిరాయుధులైన పర్యాటకులపై దాడి చేసి 26 మందిని పొట్టనబెట్టుకున్నారు. ఈ రెండు దాడుల్లో కేవలం బలూచిస్తాన్ ఘటనను ఉమ్మడి ముసాయిదా ప్రకటన ప్రస్తావించి పెహల్‌గామ్‌ను మినహాయించింది. ఆ ఉదంతం తర్వాత మన దేశం 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై దాడి చేయటం, పాక్ సైన్యం దాడుల్ని తిప్పికొట్టడానికి వారి వైమానిక స్థావరాలను ధ్వంసం చేయటం పతాక శీర్షికలకెక్కాయి. ఆ ఘటనల పరంపర జరిగి నిండా నెల్లాళ్లు కాకుండానే ఎస్‌సీవో ఎలా మరిచి పోతుంది? చైనా, పాక్‌ల మధ్య సాన్నిహిత్యం ఉంది గనుక ఆ దేశం చెప్పి నట్టల్లా ఆడి ఉమ్మడి ప్రకటన రూపొందించటం, దానిపై మన దేశం సంతకం చేయాలని కోరుకోవటం తెలివితక్కువతనం కాదా? అసలు ఇలాంటి తీరుతెన్నులు సమష్టి తత్వాన్ని దెబ్బ తీస్తాయన్న స్పృహ ఉండొద్దా? ఎస్‌సీవో స్థాపించిన కాలంకన్నా ఇప్పుడు ప్రాంతీయంగా సవాళ్లు ఎన్నో రెట్లు పెరిగాయి. ఉగ్రవాదం వల్ల ఈ ప్రాంత శాంతికీ, భద్రతకూ ముప్పు ఏర్పడుతోంది. దేశాల మధ్య పరస్పరం అవిశ్వాసం కూడా గతంతో పోలిస్తే ఎంతగానో పెరిగింది. ఈ సమయంలో ఎస్-సీవో వంటి సంస్థ ఈ సమస్యలకు అర్థవంతమైన పరిష్కారం ఆలోచించాలి. కానీ జరిగిందంతా వేరు. ఈ సదస్సులో ప్రసంగించిన రాజ్‌నాథ్ సింగ్ అన్నట్టు రాజ్యేతర శక్తుల వల్లా, ఉగ్రవాద ముఠాల వల్లా ప్రమాద కరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటి వెనకున్న దేశాలు ఆ పరిస్థితుల పర్యవసానాలను ఎదుర్కొని తీరాలని కూడా ఆయన అన్నారు. రాజ్‌నాథ్ ప్రసంగంలో పెహల్‌గామ్, 'ఆపరేషన్ సిందూర్' ప్రస్తావనకొచ్చాయి. అయినా ముసాయిదా ప్రకటన వాటిని మరిచినట్టు నటించింది. ఎస్‌సీవోను సభ్యదేశాలు తమ స్వప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని చూస్తున్నాయి తప్ప సమష్టిగా అడుగులేయాలన్న సంకల్పం ప్రదర్శించటం లేదు. ఈ సంస్థ చాటున తన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బీఆర్ఐ)నూ, పలుకుబడినీ పెంచుకోవటమే చైనా ఎజెండా. సంస్థను మధ్య ఆసియా దేశాలకు మించి విస్తరింప జేయాలన్న ఉద్దేశంలోని ఆంతర్యం కూడా అదే. ఇక రష్యాకు ప్రధానంగా పాశ్చాత్య దేశాలతో లడాయి ఉంది. వాటిని ఎదుర్కొనటానికి సంస్థ ఎంతో కొంత తోడ్పడుతుందన్న ఆశ ఉంది. ఎస్‌సీవోను చిత్తశుద్ధితో నిర్వహిస్తే ఈ ప్రాంత దేశాలకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎస్‌సీవో వాటా 23 శాతం. ప్రపంచ జనాభాలో వాటా 42 శాతం. సంస్థ పెట్టినప్పుడు సభ్య దేశాలమధ్య సైనిక సహకారం, నిఘా నివేదికల్ని పంచుకోవటం, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనటం, విద్య, ఇంధనం, రవాణా రంగాల్లో సహకరించుకోవటం వంటి ఉద్దేశాలున్నాయి. కానీ ఇవన్నీ మరిచి ముఠాలు కట్టి నచ్చినవారికి అనుకూలంగా వ్యవహరించదల్చుకుంటే ఇలాంటి సంస్థలెందుకు? ఈ గంభీరమైన లక్ష్య ప్రకటనలెందుకు? అందుకే ఎస్‌సీవో తీరు మారాలి.

## నాటో ఆయుధ పూజ!




అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గత ఏలుబడి నుంచీ నాటో కూటమిపై తెస్తున్న ఒత్తిళ్లు ఫలించాయి. గత డెబ్బయి ఆరేళ్లుగా తమ భద్రతను అమెరికాకు అప్పగించి నిష్పూచీగా ఉంటున్న ఆ దేశాలు ఎట్టకేలకు రక్షణ బడ్జెట్‌లను పెంచాలని తీర్మానించాయి. ఈ వ్యయం ఏటా పెరుగుతూ వాటి జీడీపీల్లో 5 శాతానికి చేరుకుంటుంది. ప్రస్తుతం ఆ దేశాల వ్యయం 2 శాతం మాత్రమే. ఇన్నాళ్లూ ట్రంప్‌ను పెద్దగా లెక్కచేయని ఆ దేశాలు బుధవారం నెదర్లాండ్స్‌లోని ది హేగ్‌లో శిఖరాగ్ర సదస్సు నిర్వహించి ఆయన్ను ఆకాశానికెత్తేశాయి. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్ అయితే 'డాడీ' అంటూ సంబోధించి, కేవలం ఆయన వల్లనే ఇన్నాళ్లకు వాస్తవ పరిస్థితులను గ్రహించి ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రశంసించారు. 12 దేశాలతో మొదలైన నాటో కూటమి ఇప్పుడు 32 సభ్య దేశాలతో కిక్కిరిసింది. అందరికందరూ అమెరికానూ, ట్రంప్‌నూ పొగడ్తలతో ముంచెత్తారు. ఇరాన్‌కు తన స్థానమేమిటో తెలియజెప్పి ఇజ్రాయెల్%-%ఇరాన్ యుద్ధం ఆపిన శాంతిదూతగా అభివర్ణించారు. ఈ ప్రహసనమంతా గమనిస్తే %-% నాటో దేశాల పరాధీనత, తమ ఆత్మగౌరవం పట్ల లేశమాత్రమైనా పట్టింపు లేని నిస్సహాయత కనబడతాయి. కానీ సదస్సు పొడవునా గంభీర వదనంతో ఉండిపోయిన ట్రంప్ ప్రశంసలకు పొంగిపోయినట్టు కనబడలేదు. రష్యాపై పోరాడుతున్న ఉక్రెయిన్‌కు సాయం అందిస్తామని ఒక్క మాటైనా అనలేదు. తమ వంతుగా నాటో దేశాలు కూడా దాన్ని పెద్దగా పట్టించుకోలేదు. ఉమ్మడి ప్రకటనలో రష్యా వల్ల దీర్ఘకాలిక బెడద ఉంటుందనీ, ఉక్రెయిన్‌కు మద్దతు కొనసాగుతుందనీ ఒక వాక్యంలో ప్రస్తావించి ఊరుకున్నారు. అంతకుమించితే ట్రంప్‌కు ఆగ్రహం కలుగుతుందన్న భయం ఉన్నట్టుంది. కూటమి తరఫున దృఢంగా నిలబడ తామని ట్రంప్ ఇచ్చిన హామీ ఒక్కటే కాస్త ఉపశమనం కలిగించే మాట. సమష్టి భద్రత కోసం రక్షణ వ్యయాన్ని జీడీపీలో 5 శాతానికి తీసుకెళ్లటం తమ ఉక్కుసంకల్పమని ఉమ్మడి ప్రకటన అభివర్ణించటం బాగానేవున్నా దాన్ని పరిపూర్తి చేయటానికి ఆ దేశాల ప్రజానీకం చాలా 'త్యాగాలు' చేయాల్సి ఉంటుంది. స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ అన్నట్టు పింఛన్లకూ, సంక్షేమ పథకాలకూ కత్తెరేయాలి. ఇది తమకు అసాధ్యమని కుండబద్దలు కొట్టారు. ప్రశంసల ప్రవాహంలో ఆయనొక్కడిదే భిన్నస్వరం. అందుకే సాంచెజ్‌పై ట్రంప్ విరుచుకు పడ్డారు. సుంకాలతో అంతకంతా వసూలు చేస్తానని హెచ్చరించారు. అటు తర్వాత బెల్జియం, స్లొవేకియాలు సాంచెజ్‌తో గొంతు కలిపాయి. ఈ మూడు దేశాలకు మాత్రమే కాదు... నాటోలోని ఇతర దేశాలకు సైతం జీడీపీల్లో 5 శాతం లక్ష్యాన్ని చేరటం ప్రాణాంతకం. కోతలపై, పొదుపు చర్యలపై పౌరుల నిరసనలు మిన్నంటుతాయి. నాటో దేశాలు ఇంత కాలమూ రక్షణ రంగం కన్నా వైద్య, విద్యారంగాలకే ప్రాధాన్యమిస్తున్నాయి. ట్రంప్‌కిచ్చిన హామీ నెరవేర్చాలంటే ఇకపై పాఠశాలల కన్నా ఆయు ధాలకే అధిక వ్యయం చేయాల్సి ఉంటుంది. ఈ సీజన్‌లో అమెరికాతోపాటు యూరప్ దేశాల్లో కూడా ఎండలు మండిపోతున్నాయి. 1950 తర్వాత ఈ స్థాయి ఉష్ణోగ్రతలు లేవని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ముమ్ముందు ఇంకా పెరుగుతాయంటున్నారు. కానీ ఈ దేశాలు రక్షణ వ్యయం పెంచటానికి పర్యావరణ పరిరక్షణ నిధులకు సైతం కోతపెట్టాల్సి వస్తుంది. అసలు రష్యా రేపో మాపో దాడికి దిగుతుందని ఊదరగొడుతున్న నాటో... ఆ భయాందో ళనలకు ప్రాతిపదికేమిటో ఇంతవరకూ చెప్పలేదు. ఇన్ని దశాబ్దాల నాటో చరిత్రలో ఒక్కసారి కూడా రష్యా పూర్వరూపమైన సోవియెట్ ఏనాడూ దండెత్తిరాలేదు. అది 1956లో హంగెరీ, 1968లో చెకొస్లొవేకియా, 1979లో అఫ్గానిస్తాన్‌లలో దురాక్రమణలకు పూనుకున్నది. నాటోలో భాగమైన పశ్చిమ యూరప్ దేశాలపైగానీ... ఆ మాటకొస్తే ఫిన్లాండ్, స్వీడన్, స్విట్జర్లాండ్, యుగోస్లేవియా, ఆస్ట్రియా వంటి తటస్థ దేశాల జోలికిగానీ పోలేదు. పైగా అప్పట్లో పశ్చిమ జర్మనీ ఛాన్సలర్‌గా ఉన్న విలీ బ్రాంట్ సోవియెట్ ఛత్రఛాయలో ఉన్న తూర్పు యూరప్ దేశాలతో సఖ్యతకు ప్రయత్నించారు. అంతేకాదు... స్వీడన్ ప్రధాని ఓలోఫ్ పామే ఆధ్వర్యంలో 1982లో ఒక కమిషన్ నియమించారు. రెండు యూరప్‌లూ విన్యాసాల సమయంలో అవతలి వారికి ముందస్తు సమాచార మీయటం, నిరంతరం సంభాషించుకుంటూ పరస్పర విశ్వాసాన్ని పెంచుకోవటం చేయాలని ఆ కమిషన్ సిఫార్సు చేసింది. ఈ శాంతి యత్నాలకు మెచ్చి విలీ బ్రాంట్‌కు 1971లో నోబెల్ శాంతి బహుమతి ఇచ్చారు. ఆ బహుమతి కోసం వెంపర్లాడుతున్న ట్రంప్‌కు ఈ చరిత్ర తెలిస్తే మంచిది. ఆయుధాలు పోగేస్తూ పోతే భద్రత భేషుగ్గా ఉంటుందని నాటోకు ఎవరు నూరిపోస్తున్నారో గానీ... అందువల్ల ఆయుధ బేహారులు మాత్రమే బాగుపడతారు. నిరుడు నాటో రక్షణ వ్యయం 1.47 లక్షల కోట్ల డాలర్లు. ఇందులో అమెరికా వాటా 93,500 కోట్ల డాలర్లు. మిగిలిన 53,500 కోట్ల డాలర్లు యూరప్ దేశాలది. నాటోలో సభ్యత్వం లేని ఉక్రెయిన్ తరఫున దౌత్యం నెరపి, రష్యాకు నచ్చజెబితే ఈ మాత్రం కూడా ఖర్చయ్యేది కాదు. భద్రత, రక్షణ చర్చల ద్వారా సాధ్యం తప్ప రక్షణ వ్యయం పెంచుకుంటూ పోవటం ప్రత్యామ్నాయం కాదు. వాస్తవానికి అమెరికాతో కలిసి అఫ్గాని స్తాన్, ఇరాక్ , సిరియా తదితర దేశాలపై... సొంతంగా బోస్నియా, హెర్జెగోవినా, లిబియాలపై దాడులు చేసి విధ్వంసం సృష్టించింది నాటోయే! సురక్షితమైన, భద్రమైన ప్రపంచాన్ని సృష్టించటం... వాతావరణ సంక్షోభాలను అధిగమించటం వర్తమాన యుగ అవసరం. అందుకు భిన్నంగా ఆయుధ పూజకు పూనుకుంటే నాటో దేశాలతోపాటు ప్రపంచమంతా నష్టపోతుంది.

## మెలోడీ మాంత్రికుడు ఖేమ్‌చంద్ ప్రకాష్



ఖేమ్‌చంద్ ప్రకాష్ పేరు ఇవ్వాళ సినిమాల అభిమానులకు గాని, భారతీయ సినిమా సంగీతాభిమానులకు గాని గుర్తుండకపోవచ్చు. ఆయనే కాదు.. అత్యంత విజయవంతంగా వెలుగు వెదజల్లిన నటులూ, గాయకులూ అనంతర కాలంలో అత్యంత దయనీయ స్థితిని ఎదుర్కోవడాన్ని చూశాం. అందుకే విజయాల్ని మాత్రమే చూసే ఏ కళయినా ఏ కొంచెం అపజయాన్ని అంగీకరించదు.. క్షణాల్లో మరిచిపోతుంది. ఆ కళాకారులు మరుగున పడిపోతారు. ఇది కఠినమైన వాస్తవం. ఆ క్రమంలోనిదే ఖేమ్‌చంద్ ప్రకాష్ సంగీత ప్రయాణం.. ఖేమ్‌చంద్ ప్రకాష్‌ది హిందీ చలనచిత్ర సీమలోని సంగీత ప్రపంచంలో ఒక తిరుగులేని అధ్యాయం. ఆయన చేసిన ప్రయోగాలు, ఆయన చేసిన గాయనీ గాయకుల పరిచయాలు, ఆయన పాటల వెనకున్న తత్త్వం ఇప్పటికీ ఆకట్టుకుంటూనే ఉంటాయి. ఆయన్ని గుర్తుచేసుకోవడం ఇన్నేళ్ల తర్వాత కూడా మరిం త అవసరం. ఎందుకంటే సంగీతం ఎప్పటికీ నిలిచిపోదు కాని దాన్ని సృష్టించిన వాళ్లను గుర్తు చేసుకోకపోతే అదే నిజమైన మరణం. మిలమిల మెరిసే సినీ ప్రపంచం కేవలం విజయాల్ని, ప్రస్తుతాన్ని మాత్రమే గుర్తుంచుకుంటుంది.

### సహాయకుడిగా చేరి..

హిందీ చలనచిత్ర సంగీతానికి తొలి అడుగులు వేసిన ప్రతిభావంతులలో ఖేమ్‌చంద్ ప్రకాష్ స్థానం అత్యుత్తమైంది. పాటల కంటే ఎంతో మిన్నగా హిందీ చిత్ర సంగీతానికి ఆయన అందించిన సేవలు ఎంతో ఉన్నతమైనవి. 1930వ దశకంలో ఖేమ్‌చంద్ సినీ సంగీత ప్రపంచంలోకి అడుగు పెట్టారు. మొదట ఆనాటి ప్రముఖ స్వరకర్త టిమీర్ బారణ్‌కు సహాయకుడిగా పనిచేశారు. 1935లో వచ్చిన సైగల్ నటించిన 'దేవదాస్' చిత్రంలో సహాయ స్వరకర్తగా పని చేశారు. ఆ తర్వాత స్వతంత్రంగా పని చేయడం ప్రారంభించారు. మొదటి రోజుల్లో పరదేశి, హెూలీ, ఫర్యాద్ వంటి సినిమాలతో గుర్తింపు పొందారు. ముఖ్యంగా గాయని ఖుర్షీద్‌తో కలిసి పనిచేసి అనేక హిట్ పాటలను అందించారు.. 1941లో వచ్చిన పరదేశీ భారీ విజయం సాధించింది.

### లత, కిశోర్‌ల గాత్రానికి ప్రాణ ప్రతిష్ఠ...

1948లో వచ్చిన 'జిద్దీ' సినిమాలోని 'ఏ కౌన్ ఆయా రే' అనే యుగళగీతాన్ని రికార్డింగ్‌కు వెళ్తుండగా లతా, కిశోర్‌ను తనను వెంబడిస్తున్నాడని అపోహపడింది. ఇదే సినిమా ద్వారా కిశోర్ కుమార్ తన తొలి సోలో గీతం 'మర్నే కి దువాయే క్యోన్ మాంగూ' పాడి అరంగేట్రం చేశారు.. ఈ ఇద్దరినీ కలిపిన వాడు ఖేమ్‌చంద్ ప్రకాష్. ఇక 1948లో వచ్చిన 'జిద్దీ' అనే చిత్రంలో ఖేమ్‌చంద్ కిషోర్ కుమార్‌కు మొదటి గొప్ప అవకాశం ఇచ్చారు ప్రకాష్. అంతేకాదు, 1949లో వచ్చిన మిస్టరీ క్లాసిక్ 'మహల్' సినిమాలో "ఆయేగా ఆనేవాలా" అనే పాటను లతా మంగేష్కర్‌తో పాడించి ఆమెకు రాత్రికి రాత్రే యావత్ భారత దేశంలో అత్యంత పేరునూ, ప్రఖ్యాతినీ అందించారు..

### హిందీ సంగీత స్వర్ణయుగానికి దారులు..

ఈ తో ఖేమ్‌చంద్ యావత్ సంగీత కారుల గాయకుల దేశ దృష్టిని మరోసారి ఆకట్టుకున్నారు. తన ప్రతిభను నిరూపించుకున్నారు. ఆయన రూపొందించిన ఈ పాటలే తర్వాత 1950లలో హిందీ సంగీత స్వర్ణయుగానికి దారులు వేశాయి. ఒకరకంగా వేదిక లయ్యాయి 1940ల చివరలో, 50 తొలిదశలో విశిష్ట సంగీత దర్శకుడిగా ఎదిగిన ఆయన, అనేక మంది గొప్ప గాయకులు, నటీనటులతో కలిసి పనిచేశారు. కె.ఎల్. సైగల్, కామిని కౌశల్, నూర్జహాన్, షంషాద్ బేగమ్, అశోక్ కుమార్ లాంటి వారు ఆయన స్వరానికి నాట్యం చేసినవారే.. లతా, కిశోర్ కాకపోతే మన్నా డే, ముకేశ్, మహమ్మద్ రఫీ, నౌషాద్ లాంటి వారి కెరీర్‌ను ఆవిష్కరించింది కూడా ఆయనే..

### ఈ పాటలు అజరామరం..

1907 డిసెంబర్ 12న జైపూర్‌లో జన్మించిన ఖేమ్‌చంద్ ప్రకాష్ చిన్న వయసులోనే రాజస్థాన్ కోటల్లో సంగీత ప్రదర్శనలు ఇచ్చారు. ఆ తర్వాత కోల్‌కతాకు వెళ్లి స్వతంత్రంగా సంగీత దర్శకత్వంలో ప్రయాణం ప్రారంభించారు. ఆయన మొదటి చిత్రం 'గాజీ సలావుద్దీన్', దానిలో నౌషాద్ తనకి సహాయకుడిగా పని చేశారు. 1943లో వచ్చిన తాన్సేన్ చిత్రం ఖేమ్‌చంద్‌ను సంగీత దర్శకుల లోకంలో అగ్రస్థానానికి చేర్చింది. ది యా జలావో జగమగ జగమగ, రుమ్‌ఝుమ్ రుమ్‌ఝుమ్ చ ల్ తిహరీ, సప్త సురన్ తీన్ గ్రామ్ వంటి పాటలు నేటికీ సంగీత అభిమానుల్ని మంత్రముగ్ధుల్ని చేస్తున్నాయి. ఈ చిత్రంతో ఆయన సంగీత ప్రతిభ మరింత గొప్పగా వెలుగులోకి వచ్చింది.

### రాగ, తాళ, స్వర మాధుర్యం..

తనకున్న హిందుస్థానీ శాస్త్రీయ సంగీతంపై పట్టు, మరో వైపు పియానో, క్లారినెట్ లాంటి పాశ్చాత్య వాద్యాలను తన పాటలలో వినిపించిన తొలి సంగీత దర్శకుల్లో ఒకడిగా చరిత్ర లో నిలిచారు ప్రకాష్. ఆయన స్వరాల్లో ఉన్న భావోద్వేగం, శ్రావ్యత, శ్రేణి వింటూ ఉంటే నేటికీ సంగీత ప్రియులను పర వశింపజేస్తుంది. ఖేమ్‌చంద్ ప్రకాష్ తన తక్కువ కెరీర్‌లోనే 40కి పైగా చిత్రాలకు సంగీతం అందించారు.. చివరి రోజుల్లో మూడు సినిమాలపై పని చేస్తుండగా ఆయన హఠాన్మరణం చెందారు. ఆయన మరణానంతరం మన్నాడే ముందుండి వాటిని పూర్తి చేశారని చెబుతారు.

### రెండు తరాలకు సంగీతం అందించి..

అంత గొప్ప సంగీతాన్ని అందించిన ఖేమ్‌చంద్ ప్రకాష్, అంతమంది గొప్ప గాయకులకు తొలి అవకాశాలు ఇచ్చిన ఖేమ్‌చంద్ ప్రకాష్ కుటుంబం ఆయన మరణానంతరం దారిద్ర్యంలో పడిపోయింది. ఈ విషాదకరమైన విషయాన్ని ప్రఖ్యా త గీత రచయిత జావేద్ అక్తర్ భారత పార్లమెంట్‌లో పేర్కొన్నారు. కేవలం 'ఆయేగా ఆనేవాలా' పాటకు రాయల్టీ రూపంలో పది లక్షల రూపాయల విలువ ఉండగా కూడా, ఆ కుటుంబం అడుగడుగునా బాధను చవిచూసింది. రెండు తరాల సంగీతాన్ని అందించిన ఈ మెలోడి మాంత్రికుడు మరువలేనివాడు.

## బాలల సురక్షిత సమాజ నిర్మాణం కోసం అందరూ భాగస్వాములు కావాలి

- జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ కమిటీ మెంబర్ లయన్ డాక్టర్ శ్రీనివాస్.





కర్నూలు : పిల్లలపై లైంగిక దుర్వినియోగ నిరోధక చట్టం,గుడ్ టచ్ బాడ్ టచ్, ఫోక్స్ ఆక్ట్ పై బాలలు అవగాహన కలిగి ఉండాలని డి .సి .పి .ఓ శారద అన్నారు . జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా బాలల సంరక్షణ విభాగం, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ ల సంయుక్త ఆధ్వర్యంలో కట్టమంచి రామలింగారెడ్డి మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్లో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి శారద మాట్లాడుతూ చిన్నారులు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా వ్యవహరించాలని, చెడు స్పర్శ మంచి స్పర్శ లపై అవగాహన కల్పించేందుకు ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ కమిటీ మెంబర్ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల వ్యక్తిగత భద్రత పై తగిన సూచనలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. వెంకట్ రెడ్డి ,న్యాయవాది శ్రీలక్ష్మి, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ఉపాధ్యక్షులు లయన్ కే. డీ.జే బాబు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గాఢాంధకారంలో సిద్దేశ్వర కాలనీ కోయ నగర్

### నెల రోజులుగా చీకటిలోనే కాలనీ వాసులు

### పట్టించుకోని పంచాయతీ అధికారులు



ఆలూరు : ఆలూరు పట్టణంలోని సిద్దేశ్వర కాలనీ, కోయ నగర్ కాలనీలలో గత నెల రోజులుగా చీకటిమయం తో అంధకారం అమలుకుంది. అధికారులకు కాలనీవాసులు విన్నవించుకున్నా ఫలితం లేదని కాలనీవాసులు తెలిపారు. కాలనీ ప్రజలు గాఢాంధకారంలోనే చీకటి బ్రతుకులు కొనసాగిస్తున్నారు. పంచాయతీ అధికారులను అడిగితే స్ట్రీట్ లైట్లు లేవు వస్తే వేస్తామని అధికారులు అంటున్నారు. పంచాయతీ అధికారుల బాధ్యత రహితం వలనే కాలనీవాసులు చీకటిలోనే జీవనాన్ని కొనసాగిస్తున్నారు. సిద్దేశ్వర కాలనీ పక్కనే వ్యవసాయ భూములు, పశుగ్రాసం గడ్డివాములు, ముళ్ళ పొదలు దట్టంగా చుట్టూ ఉండటంతో విషపురుగులు, భయంకరమైన విషయసర్పాలు కాలనీవాసుల ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయని కాలనీ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇళ్లల్లో చిన్నపిల్లలు ఉండటంతో రాత్రిలో ఎప్పుడు ఏం జరుగుతుందో అంటున్నారు. పంచాయతీ అధికారులు ప్రజల ప్రయోజనాల కోసం స్పందించి విద్యుత్ లైట్లను అమర్చాలని కాలనీలో విద్యుత్ బల్బులు వెలిగించాలని ప్రజలు కోరుతున్నారు. సర్పంచ్ అరుణ దేవి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ చొరవ చూపి సిద్దేశ్వర కాలనీ,కోయ నగర్ కాలనీలో విద్యుత్ కాంతి వెలుతురు అందించాలని కాలనీల ప్రజలు విన్నవించుకుంటున్నారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శిగా పదవి చేపట్టిన పి.రాజారత్నం , తన నియామకానికి నేపథ్యంగా ఉన్న నాయకత్వానికి కృతజ్ఞతగా, పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారిని మరియు సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారిని



కర్నూలు జిల్లా : ఎమ్మిగనూరు జూన్ 28.శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఈ రోజు సన్మానించి కృతజ్ఞతాభివందనాలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పి.రాజారత్నం మాట్లాడుతూ "వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయిలో ఒక బాధ్యతాయుతమైన విభాగానికి నన్ను ఎంపిక చేయడం ఎంతో గౌరవదాయకమైన విషయం. ఈ పదవికి నన్ను అర్హుడిగా భావించి, నాపై నమ్మకాన్ని ఉంచిన మా నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారికి, పార్టీ వృద్ధికి విశేషంగా కృషిచేస్తున్న శ్రీ బుట్టా శివ నీలకంఠ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అన్నారు. ఈ అవకాశం నాకు పార్టీ కోసం మరింత శ్రద్ధగా పనిచేసే ప్రేరణనిచ్చింది. సాంస్కృతిక రంగంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయడమే కాక, ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికీ, ప్రతి వార్డుకీ మా పార్టీ భావజాలాన్ని చేరవేసేందుకు సమష్టిగా శ్రమిస్తాను. బుట్టా రేణుక గారిని నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించడం కోసం మా కార్యాచరణలో ప్రతి అడుగు దిశగా పనిచేస్తాను. నా నియామకానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు" అని పి.యస్. రాజారత్నం భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు రాజారత్నం గారికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యకర్తలు ఆయన్ని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం పూర్తిగా ఉత్సాహభరితంగా కొనసాగింది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ఎమ్మిగనూరు


## జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధించండి.

- నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరికి
- రాయలసీమ జర్నలిస్ట్ ఫోరం వినతి.



కర్నూల్ : కరోనా సందర్భంగా ఆపివేసిన వర్కింగ్ జర్నలిస్టుల తిరిగి పునర్దించాలని కోరుతూ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరికి రాయలసీమ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో వినతి పత్రం ఈ సందర్భంగా రాయలసీమ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బత్తిన నవీన్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు 50 శాతం రాయితీతో రైల్వే పాసులు మంజూరు చేస్తూ వచ్చిందనీ అయితే 2019 సంవత్సరంలో కరోనా సందర్భంగా రైల్వే శాఖ జర్నలిస్టుల రైల్వే పాసులను నిలుపుదల చేసిందని కరోనా నుండి బయటపడి 5 సంవత్సరాల అవుతునా నేటివరకు జర్నలిస్టుల రైల్వే పాసులను కేంద్ర ప్రభుత్వం పునర్దించలేదని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు పాత పద్ధతిలోనే రైల్వే పాసులు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జర్నలిస్టుల రైల్వే పాసుల విషయాన్ని రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్ళు తిరిగి పునరుదించే విధంగా చూడాలని కోరారు లేని పక్షంలో జర్నలిస్టుల రైల్వే పాసుల విషయంలో పార్లమెంట్ సమావేశాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేయాలని రాయలసీమ జర్నలిస్టు ఫోరం సభ్యులు కోరారు దీనికి స్పందించిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయలసీమ జర్నలిస్టు ఫోరం ఉపాధ్యక్షులు అబిద్ భాష,జాయింట్ సెక్రెటరీ రాజేంద్రప్రసాద్, ట్రెజరర్ సర్దార్ భాష తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా.



ఆత్మకూరు : దివంగత మహనేత దేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. తొలి తెలుగు ప్రధానిగా, ఆర్థిక సంస్కరణల రూపకర్తగా ఆయన కీర్తిగడించారు. బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ నరసింహారావు . దేశానికి, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందాం. నంద్యాల నుండి పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికై నంద్యాల అభివృద్ధికి ఎంతో గాను కృషి చేశారు ఇవాళ మీటర్ గేజ్ నుండి బ్రాడ్ గేజ్ వరకు అభివృద్ధి చేసి ట్రైన్లు రద్దీకి ,రైల్వే స్టేషన్ , వాణిజ్య వ్యాపారం, రవాణా సౌకర్యం కోసం, అభివృద్ధికి నంద్యాల ఫ్లైఓవర్ బ్రిడ్జి ల అభివృద్ధికి తోడ్పడిన మహనుభావుడు పీ.వీ నరసింహారావు యొక్క కాంస్య విగ్రహమును నంద్యాల రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేయాలని నంద్యాల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలిట్ బ్యూరో సభ్యుడు మంత్రివర్యులు ఎన్ .ఎం డి ఫరూక్ , మరియు పార్లమెంటు సభ్యురాలు, పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ శ్రీమతి డాక్టర్ బైరెడ్డి శబరి .కృషిచేసి ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

# వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ని రైతులు వాడుకునేలా అవగాహన కల్పించాలి

- ఎన్టీఆర్ వైద్య సేవ సక్రమంగా అమలయ్యేలా విజిలెన్స్ కమిటీ వేసి పర్యవేక్షించాలి
- 20 ఏళ్లు దాటిన పాఠశాల భవనాల స్థితిని తనిఖీ చేయాలి
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్



కర్నూలు :వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ని రైతులు వాడుకునేలా అవగాహన కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన వ్యవసాయం - అనుబంధ శాఖలు, వైద్యం ఆరోగ్యం, పారిశుద్ధ్యం, విద్య అంశాల పై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.. సమావేశంలో మంత్రి టీజీ భరత్ తో పాటు కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, ఎమ్మెల్సీ మధుసూదన్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. వ్యవసాయం పై జరిగిన చర్చలో భాగంగా డ్రోన్ ల మంజూరు కు సంబంధించి జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 35 కాగా ఇందులో 17 గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి వివరించగా,



మిగిలిన రైతు గ్రూపులను కూడా త్వరితగతిన ఏర్పాటు చేసి లక్ష్యాన్ని సాధించాలని మంత్రి జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. డ్రోన్ స్ప్రేయర్ ల వల్ల కలిగే ప్రయోజనాలు, లబ్ధి గురించి మండల వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు... ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా నెట్వర్క్ ఆస్పత్రులు రోగుల నుండి డబ్బు తీసుకుంటున్నారని ఆదోని ఎమ్మెల్యే ప్రస్తావించగా మంత్రి స్పందించి పథకం సక్రమంగా అమలయ్యేలా విజిలెన్స్ కమిటీని వేసి పర్యవేక్షించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు..ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆక్సిజన్ అంశంలో లక్షలు, కోట్లు ఖర్చు పెడుతున్నారని, అంత ధర ఉందా అని ఈ అంశం మీద దృష్టి పెట్టి, వెరిఫై చేయాలని మంత్రి డిఎంహెచ్ఓ ను ఆదేశించారు.. ఆసుపత్రులలో ఐసీయూ, తదితర విభాగాలకు సంబంధించిన ముఖ్యమైన పరికరాలను ఏఎంసి లో కాకుండా సిఎంసి లో తీసుకోవాలని మంత్రి సూచించారు. పారిశుద్ధ్యం అంశంపై చర్చలో భాగంగా బ్లీచింగ్ పౌడర్ లో నాణ్యత ఉండాలని, స్థానికంగా కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే చోట నుంచి నాణ్యత గా ఉన్న బ్లీచింగ్ పౌడర్ సరఫరా చేస్తే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని మంత్రి తెలిపారు.. విద్య పై చర్చలో భాగంగా ఉమ్మడి జిల్లాలో 20 నుండి 25 సంవత్సరాలు దాటిన పాఠశాలల భవనాల స్థితిని తనిఖీ చేయించాలని మంత్రి ఉమ్మడి జిల్లాల డిఈఓ లను ఆదేశించారు...పాతపడిన భవనాల్లో పిల్లలకు ప్రమాదాలు జరుగకుండా ముందుగానే ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. హంద్రీ నది మొదలు నుండి ఓల్డ్ టౌన్ చివర



తుంగభద్రలో కలిసే వరకు సిల్ట్ బాగా పెరిగిపోయిందని, కొంచెం వరద వచ్చినా, సమీపంలో నివాసం ఉండే ఇళ్లల్లోకి నీరు వెళ్లే అవకాశం ఉందన్నారు.. ప్రతిపాదనలు సిద్ధం చేయమని చెప్పామని , చేశారా అని మంత్రి ఇరిగేషన్ ఎస్ఈ ని ఆరా తీశారు.. ప్రతిపాదనలు పంపామని ఎస్ఈ మంత్రి కి తెలుపగా, అందుకు సంబంధించిన ఒక కాపీ తనకు కూడా ఇవ్వాలని మంత్రి ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు...

## చెంచు గిరిజల్ల సమస్యను పరిష్కరించబడలా చూస్తా... ఐటీడీఏ పీవో



శ్రీశైలం : శ్రీశైలం ఐటీడీఏ పీవో వెంకట శివ.ప్రసాద్. ఐటీడీ ఆఫీస్ నందు కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం కార్యదర్శి కుడుముల వెంకటేశం వాయును కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఆయనతో మాట్లాడుతూ దోర్నాల మండలం పెదారుట్ల గ్రామంలో చెంచు గిరిజన కుటుంబాలు. దాదాపు పది కుటుంబాల వారి గత 70 ఏళ్లుగా అక్కడ జీవిస్తున్నాం.అయితే మాకు ఎటువంటి ఉపాధి.లేకపోవడంతోమా కుటుంబాలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నామని.ప్రకాశం జిల్లా కలెక్టర్ గారికి.తమరికి దోర్నాల మండల్ తాసిల్దార్ గారికి గత నాలుగు సంవత్సరాలుగా ఉపాధి కల్పించాలని మా కుటుంబాలకు ఐదు ఎకరాల భూమిని ఇవ్వాలని. ఎప్పటినుంచో అడుగుతున్నాం.అయితే నేను దోర్నాల మండల్ తాసిల్దార్ గారిని కలవగావివో ఐ టి డి నుండిమాకు లెటర్ వస్తే మేము ఎక్కడో పొలాలు చూసి మీకు ఈయనికి ప్రయత్నం చేస్తామని వారు చెప్పటం జరిగింది కావున మా కుటుంబాల యందు దయవుంచి కుటుంబానికి 5 ఎకరాల సాగు భూమిని ఇప్పించగలరని మీ ద్వారా. గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్.ని ప్రకాశం జిల్లా కలెక్టర్ని. దోర్నాల మండల్ తాసిల్దార్ మీ ద్వారా చెంచు గిరిజన సమస్యలు పరిష్కరించాలని.. అనేక చెంచు గిరిజన గుడాల్లో చెంచును విష జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని. భారీగా వర్షాలు కొనడం వలన. సీజన్ వ్యాధులు సంభవించాయని. ప్రస్తుతానికి తారు బాధ పట్టాలు దోమతెరలు పంపిణీ చేయాలని ఆయన త్వరగా స్పందించిన ఆయన. పెదారుట్లలో ఉన్నటువంటి చెంచులకు సాగు చేసుకుంటే పదాల సంబంధించిన అధికారులకు రాశారని. పై సమస్యలను త్వరలో పరిష్కరించబడిలా చూస్తానని పి ఓ హామీ ఇచ్చారు వారిని కలిసిన వారిలో భ్రమరాంబ సువార్త వీరన్న. గంగమ్మ. తదితరులు పాల్గొన్నారు

## అన్నమాచార్య సంకీర్తనలతో ప్రతిధ్వనించిన శ్రీసిటీ



శ్రీసిటీ, : శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో నిర్వహించిన 'అన్నమయ్య పదామృత వర్షిణి' కార్యక్రమం సంగీత ప్రియులకు వీనుల విందు చేసింది. హైదరాబాద్‌కు చెందిన ప్రఖ్యాత అన్నమాచార్య పండితుడు గంధం బసవ శంకరరావు వ్యాఖ్యాతగా అన్నమయ్య కీర్తనలు, రచనల గొప్పతనాన్ని వివరిస్తూ కార్యక్రమాన్ని రక్తి కట్టించగా, ఆయనకు తోడుగా నెల్లూరుకు చెందిన కుమారి మల్లాది అనూష కొన్ని అన్నమయ్య సంకీర్తనలను శ్రావ్యంగా ఆలపించి దీనిని మరింత రంజింప చేసింది. శంకరరావు తన ప్రసంగంలో లోతైన విశ్లేషణతో అన్నమయ్య



ప్రాశస్త్యాన్ని వివరించారు. పలువురు ప్రముఖ కవులు తమ ప్రబంధ సాహిత్యాన్ని రాజులను మెప్పించేందుకు వాడితే, వేదాలలో వున్న సారాన్ని అచ్చ తెలుగులో సంగీతంగా మలచి వేంకటేశ్వరస్వామికి సమర్పించడంతో పాటు ఆయనను ఊరూర తిప్పిన సామాజిక స్పృహ కలిగిన ప్రజా కవి అన్నమయ్య అని ఆయన అభివర్ణించారు. శంకరరావు ప్రసంగం అనంతరం, 'ఆమె బ్రహ్మం ఒక్కటే', 'చక్కని తల్లికి', 'అదిగో అల్లడిగో', 'చిన్ని సిసువు' ఇతర పలు అన్నమయ్య సంకీర్తనలను గాయకురాలు మల్లాది అనూష వాయిద్య కళాకారులతో కలిసి శ్రావ్యంగా ఆలపించారు. ప్రతి సంకీర్తనకు ముందు శంకరరావు ఆ కీర్తనకు సంబందించిన సారాంశాన్ని, గొప్పదనాన్ని వివరిస్తూ గానామృతాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తన సందేశంలో వ్యాఖ్యానించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, అన్నమాచార్య రచనలు కేవలం భక్తి గీతాలు మాత్రమే కాదు, అవి ప్రజలను జాగృతం చేసే తత్వ బోధనలు అన్నారు. ఇటువంటి వారసత్వ సంపదను కొత్త తరాలకు వివరించే ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమానికి శ్రీసిటీ-శ్రీవాణి వేదిక కావడం తమకు గర్వకారణం అన్నారు. కళాకారులు శంకరరావు, కుమారి అనూష, ఇతర బృంద సభ్యులను ఆయన అభినందించారు. నిర్వాహకులు తరపున తిరుపతి శ్వేతా మాజీ డైరెక్టర్ భూమన్, ఎస్ కె యూనివర్సిటీ మాజీ ఉప కులపతి శ్రీమతి కుసుమ కుమారి కళాకారులను ఘనంగా సత్కరించారు. శ్రీసిటీ పీఆర్వో పల్లేటి బాలాజీ కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించగా, శ్రీసిటీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సూళ్లూరుపేట, శ్రీహరికోట మరియు శ్రీసిటీ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ఇందులో పాల్గొన్నారు.

## పూట గడవక దీన పరిస్థితిలో ఉన్న: (సినిమా) షాకిలా.



ఆత్మకూరు : ఆంధ్రప్రదేశ్లో తన ఆర్థిక పరిస్థితి బాగోలేదని పూట గడవక బిక్షాటన చేసే పరిస్థితిలో ఉన్నానని నటి షాకిలా (వాసుగి) తెలిపారు. ఉన్న డబ్బును అమ్మ క్యాన్సర్ చికిత్స కోసం ఖర్చు చేశానని వాపోయారు. సీఎం నారాచంద్రబాబు నాయుడును. డిప్యూటీ సీఎం గోణిదెలపవన్ కళ్యాణ్.ను. కలిసేందుకు ఆమె గుంటూరుకు వచ్చారు. నా దుస్థితి గురించి తమిళ ఇండస్ట్రీ పట్టించుకోలేదు గతంలో చిరంజీవి నాగబాబు ఆదుకున్నారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ కల్పించుకుని నాకు పెన్షన్ ఇవ్వాలి. అని ఆమె కోరారు.

## నంద్యాల మున్సిపాలిటీ ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



నంద్యాల. : నంద్యాల మున్సిపాలిటీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ శేషన్న తో మున్సిపల్ ఎంఈ గుర్రప్ప తో కలిసి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నామన్నారు .



అలాగే నూతనంగా నంద్యాల మున్సిపల్ కమిషనర్ గా ఛార్జ్ తీసుకున్న శేషన్న తో మున్సిపల్ సిబ్బంది ఏవిధంగా ఉన్నారని అడిగి తెలుసుకున్నారు . అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించి నంద్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి తగిన సూచనలు చేయడం జరిగింది తెలిపారు .. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## పదవ తరగతికి అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.

(భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ)




ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంఆత్మకూరు పట్టణంలోని పదవ తరగతి కి పరిమిషన్ లేకుండా నడుపుతున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు కే దినేష్ కుమార్ ఆత్మకూరు మండల అధ్యక్షులు సాయి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ ధనుంజయ మీటింగ్ హాల్ నందు శనివారం నాడు వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలో యూపీ స్కూల్ పర్మిషన్ తో ఉన్న పాఠశాలలో హై స్కూల్ పదవ తరగతి నడుపుతున్నారని వారు అన్నారు. అలా పదవ తరగతి కి పర్మిషన్ లేకుండా నడుపుతున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలను వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పదవ తరగతి విద్యార్థులను మోసం చేసి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని వారు అన్నారు. రానున్న రోజుల్లో ఇలా చేయడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందని వారు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆలోచించి విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపి పదవ తరగతి హై స్కూల్ కు పరిమిషన్ ఉన్నటువంటి స్కూల్లో చేర్చాలని వారు అన్నారు. పర్మిషన్ లేకుండా నడుపుతున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలపై మండల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అంజి శివ తదితరులు పాల్గొన్నారు.

## శర వేగంగా రోడ్డు పనులు పూర్తి

### నస్యం కుటుంభం తోనే నంద్యాల అభివృద్ధి

### 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు



నంద్యాల. : నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు ఇటీవల కాలంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ చేతుల మీదగా 10 లక్షల రూపాయల వ్యయంతో రెండు రోడ్ల భూమి పూజ చేయడం జరిగింది.భూమి పూజ చేసిన కొద్ది రోజులలోనే రోడ్డు పనిని ప్రారంభించి పూర్తి చేయడం జరిగింది అని వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు అన్నారు.అంతేకాక వార్డు నందు కాలువలు,రోడ్లు,డ్రైనేజి వంటివి అధికారం వచ్చిన మొదటి సంవత్సరం లోపే దాదాపు మూడు కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించి పూర్తి చేయడం జరిగింది అని ఆయన అన్నారు.వార్డు అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్న మంత్రి కుమారులు ఎం ఎం డి.ఫిరోజ్ కి ఎన్ఎండి .ఫయాజ్ కి వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు కి వార్డు ప్రజలు పెద్ద ఎత్తున కృతజ్ఞతలు తెలియజేశారు.



మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL
ఆదివారం- 29 - జూన్- 2025

## జూలై 2 తేదీ బండి ఆత్మకూరు లో జరిగే ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సమీక్ష సమావేశం ను జయప్రదం చెయ్యండి.




ఆత్మకూరు : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ సలహా మేరకు జూలై నెల 2వ తేదీ బండి ఆత్మకూరు మండలంలో శ్రీ రాఘవేంద్ర విద్యా మందిర్లో శ్రీశైలం నియోజకవర్గం సమీక్ష సమావేశము జరుగుతున్నందువల్ల ఐదు మండలాల్లో ఉన్నటువంటి ఇన్చార్జీలు కొఇంచార్జీలు అదేవిధంగా గ్రామాలలో ఎన్నుకోబడిన గ్రామ అధ్యక్షులు, మిగతా నాయకత్వం కచ్చితంగా బుధవారం 11 గంటలకు సభ జరుగుతున్న ప్రాంగణానికి చేరుకోవలెను దానికి సంబంధించిన స్థల సేకరణ వివిధ ఏర్పాట్లను ఈరోజు అనగా జూన్ 28 తారీకు ఎమ్మార్పీఎస్ అండ్ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి భాషాపోగుల దరగయ్య మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి లు పూల వెంకటసుబ్బయ్య మరియు మదనపల్లి బుజ్జి మాదిగలు పర్యవేక్షణ చేశారు ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు కో ఇన్చార్జిలు అడ్డాకుల సుబ్బరాయుడు రేపు బాలస్వామి రేపు నాగన్న జిల్లా నాయకులు దశరథ మాదిగలు మరియు పుల్లయ్య పాల్గొన్నారు.

## గిద్దలూరు అభివృద్ధిపై గౌరవ ముఖ్యమంత్రిని కలిసిన గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి



ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని శనివారం ఉదయం గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రికి వినతిపత్రాలు అందజేశారు. ముఖ్యంగా గిద్దలూరు పట్టణంలోని సగిలేరు వాగుపై రిటైనింగ్ వాల్, చెక్ డ్యామ్ నిర్మాణం, కంభం చెరువు మరమ్మత్తులు, మరియు కాలువల శుభ్రత కోసం నిధుల మంజూరును కోరారు. సాగునీటి సమస్యలు తీరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, నియోజకవర్గంలో పామాయిల్ తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు సబ్సిడీ మంజూరు చేయాలని, కొనపల్లె నుండి బెస్తవారిపేట, పాపినేనిపల్లి నుండి కంభం వరకు లింక్ రోడ్లను డబ్లింగ్ చేయడం కోసం నిధుల కేటాయింపు అవసరమని తెలిపారు. ఇక గిద్దలూరు నగర పంచాయతీలో నగరవనం ఏర్పాటు, కొమరోలు ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేయడం వంటి అభివృద్ధి అంశాలపై కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

## శ్రీ సత్యమ్మ తల్లి ఆలయాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పథంలో నడిపిస్తాం

### పులి సత్యనారాయణ రెడ్డి






పీలేరు : పీలేరు నియోజకవర్గ వాల్మీకిపురం మండలం గండబోయినపల్లి గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ సత్యమ్మ తల్లి ఆలయాన్ని కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆలయ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఆలయ కార్యాలయాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనగా కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి సాంప్రదాయ బద్ధంగా ప్రారంభించారు. అధ్యక్షుని హోదాలో పులి సత్యనారాయణ రెడ్డి, కమిటీ సభ్యులు వారికి కేటాయించిన సీట్లులో కార్యాలయంలో ఆసీనులైనారు. పలువురు గ్రామ ప్రజలు సత్యమ్మ తల్లి భక్తులు ఆలయ కమిటీ సభ్యులను శాలువాలు కప్పి పూలమాలలు వేసి బొకేలు అందించి సన్మానించారు. మీ ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయం జగన్నాథ రథచక్రాల్లాగా పరుగులు పెట్టేలా అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. వచ్చిన వారందరికీ ప్రసాద వితరణ కావించారు. అనంతరం రాజగోపుర నిర్మాణానికి స్థపతి శిల్పిలు కొలతలు తీసుకుని నమూనా తయారు చేశారు. ఆలయ రాజగోపురం కనీవినీ ఎరగని రీతిలో ఆగమ శాస్త్రం ప్రకారం ఎక్కడ లేని ఎవరు ఇంతవరకు చూడని విధంగా రాజగోపుర శిలా నైపుణ్యం ప్రదర్శించేలా నమూనా రూపొందించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు మాట్లాడుతూ దాతల సహకారం కమిటీ సభ్యుల ఐకమత్యంతో గ్రామ ప్రజలు సమన్వయంతో అమ్మవారి ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని శ్రీ సత్యమ్మ తల్లి ఆలయం అంటే ఇలా ఉండాలి అనే భక్తులచే ప్రశంసలు పొందేలా ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు రూపోందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి సద్దల చక్రపాణి, గుర్రప్ప రమేష్ అమర్నాథ్ రెడ్డి చంద్రశేఖర్, ఇట్లం వారిపల్లి సత్యనారాయణ రెడ్డి, హరి ఓబుల్ రెడ్డి, చిన్నపరెడ్డి, ప్రాకృతిక వ్యవసాయ రైతు రాజశేఖర్ రెడ్డి, గంగిరెడ్డి ఆలయ అర్చకులు ఉత్తన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో సిఆర్పి లకు ట్యాబులు పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



నంద్యాల : నంద్యాల స్థానిక మున్సిపల్ ఆఫీస్ నందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు . అనంతరం సీఆర్పీలకు మంత్రి ఫరూక్ చేతుల మీదుగా మెప్మా ఆధ్వర్యంలో ట్యాబులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న , ఎంఈ గుర్రప్ప మరియు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వరుస లాభాలకు బ్రేక్.. భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. ఇటీవల వరుసగా ఏడు సెషన్లలో లాభాల్లో కొనసాగిన మార్కెట్లు గురువారం భారీగా పతనమయ్యాయి. యూఎస్ టారిఫ్ విధానాల్లో స్పష్టత లేకపోవడం.. చమురు ధరల పెరుగుదల.. ఇటీవల మార్కెట్‌లో ర్యాలీ కొనసాగుతుండడంతో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఉదయం ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికి సెన్సెక్స్ 78,167.87 గరిష్ఠానికి చేరుకుంది. ప్రారంభంలోనే 150.68 పాయింట్లు లాభపడింది. ఆ తర్వాత సెన్సెక్స్ అమ్మకాలతో ఒత్తిడికి గురైంది. దాంతో ఒక దశలో 822.97 పాయింట్లు పతనమైంది. ఇంట్రాడేలో 78,167.87 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 77,194.22 పాయింట్ల కనిష్ఠాన్ని తాకింది. చివరకు 728.69 పాయింట్లు తగ్గి.. 77,288.50 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 181.80 పాయింట్లు పతనమై.. 23,486.85కి చేరింది. నిఫ్టీలో ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్, హీరో మోటోకార్ప్, భారతీ ఎయిర్‌టెల్, గ్రాసిమ్, ఎంఅండ్ఎం, టైటాన్ కంపెనీ, బ్రిటానియా లాభపడ్డాయి. ఎన్టీపీసీ, టెక్ మహీంద్రా, సిప్లా, బజాజ్ ఫైనాన్స్, బీపీసీఎల్, యాక్సిస్ బ్యాంక్, అపోలో హాస్పిటల్, ఇన్ఫోసిస్, విప్రో నష్టపోయాయి. యూఎస్ వాణిజ్య విధానంపై అనిశ్చిత మధ్య పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కొన్ని దేశాలకు టారిఫ్ నుంచి మినహాయింపులు ఉంటాయని ప్రకటించారు. అయితే, ఈ విషయంలో స్పష్టత కొరవడింది. ఈ అస్పష్టత కారణంగా భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను అస్థిరపరిచింది. గతవారంలో దలాల్ స్ట్రీట్‌లో ర్యాలీ కొనసాగింది. ఈ క్రమంలో గురువారం పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్ ఒత్తిడికి గురైంది. ఫలితంగా సూచీలు పతనమయ్యాయి. మరో వైపు డాలర్ మారకంతో పోలిస్తే రూపాయి 6 పైసలు తగ్గి 85.78కి చేరింది. దీనికి తోడు వెనిజులా నుంచి చమురు, గ్యాస్ దిగుమతి చేసుకునే దేశాలపై సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో చమురు ధరలు బుధవారం భారీగా పెరిగాయి. భారత్ ముడి చమురును దిగుమతి చేసుకుంటున్న విషయం తెలిసిందే. ముడి చమురు ధరలు పెరిగే అవకాశం ఉండడంతో భారత స్టాక్స్‌పై ప్రత్యక్షంగా ప్రభావం పడే అవకాశం ఉన్నది.

# పారదర్శకంగా, ప్రశాంతంగా ముగిసిన ఉమ్మడి అనంతపురము జిల్లా వార్డు సెక్రెటరీల బదిలీలు

అనంతపురం, నగరపాలక సంస్థ, : ఉమ్మడి అనంతపురము జిల్లా పరిధిలోని 11 మున్సిపాలిటీలు, ఒక నగర పాలక సంస్థకు సంబంధించిన వార్డు సెక్రెటరీల బదిలీలు అనంతపురము జిల్లా






కేంద్రములో ప్రశాంతంగా ముగిసాయి. ఈ మొత్తము బదిలీల ప్రక్రియకు ఉమ్మడి అనంతపురము జిల్లా హెడ్ క్వార్టర్స్ మునిసిపల్ కమిషనరు బాలస్వామి నేతృత్వములో చిన్న పొరపాటుకు తావులేకుండా ముగించడం విశేషం. ఈ బదిలీల కోసం ఉమ్మడి జిల్లాలోని 12 పట్టణ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యదర్శులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్లను మూడు కేంద్రాలలో నిర్వహించి వేకెన్సీల వివరాలను స్క్రీన్పై ప్రదర్శించి వెరిఫికేషన్ టీమ్స్ ద్వారా పక్కాగా నిర్వహించారు. మొత్తం మీద ఈ క్రింది విధముగా





బదిలీలను పూర్తి చేశారు.ఇంత పెద్ద ప్రక్రియలో ఎటువంటి వివాదం తలెత్తకపోవడానికి ప్రధాన కారణం జిల్లాలోని 12 మంది కమిషనర్లు సర్వీసు రిజిస్టర్లు వివరాలు తీసుకోవడం, సీనియారిటీని పక్కాగా తయారు చేసుకోవడం వార్డు అడ్మిన్ సెక్రెటరీలకు కౌన్సిలింగ్ ఆఫీసర్గా దివాకర్ రెడ్డి, కమిషనరు, రాయదుర్గం మున్సిపాలిటీ, వార్డు శానిటేషన్ సెక్రెటరీలకు వంశీ క్రిష్ణ, కళ్యాణదుర్గం మున్సిపల్ కమిషనరు, వార్డు ఎడ్యుకేషన్ సెక్రెటరీలకు వి. మల్లికార్జున, హిందూపురము కమిషనరు, వార్డు వెల్ఫేర్ సెక్రెటరీలకు కిరణ్ కుమార్, కదిరి మున్సిపాలిటి కమిషనరు, అమినిటి సెక్రెటరీలకు క్రాంతి కుమార్, పుట్టపర్తి కమిషనరు, వార్డు ప్లానింగ్ సెక్రెటరీలకు శివరామక్రిష్ణ, తాడిపత్రి మున్సిపాలిటి కమిషనరు పనిచేసారు. మొత్తం మీద బదిలీల ప్రక్రియ ప్రశాంతంగా ముగించడం విశేషం అన్నారు.

విజయవంతంగా నిర్వహించి ఈ బదిలీల తంతు ఒక్క రోజులోనే ముగించడం విశేషం. ఉదయము 10 గంటల ప్రాంతములో ప్రారంభమైన ఈ బదిలీలు రాత్రి 7.00 గంటలకు ముగిసాయి. బదిలీలను పారదర్శకంగా చేపట్టడానికి ఉమ్మడి జిల్లా కమీషనర్లు అందరూ అంతకు ముందురోజు రాత్రంతా సీనియారిటి జాబితాను క్లియర్ వేకెన్సీల జాబితాను పకడ్బందిగా తయారుచేసుకున్నారు. మొత్తం 6 విభాగాలకు చెందిన సెక్రెటరీలలో 3 విభాగాల

**కౌన్సిలింగ్లను పుష్పా కన్వెక్షన్ హాల్ నందు, 2 విభాగాల కౌన్సిలింగ్ ను జయ మనెమ్మ కళ్యాణ**

మంటపములో, ఒక విభాగానికి నగరపాలక సంస్థ న్యూ కౌన్సిల్ హాల్ నందు నిర్వహించారు. ప్రతి విభాగానికి సీనియారిటి మరియు

| క్రమ సంఖ్య | విభాగం పేరు | క్లియర్ వేకెన్సీ | అరైజ్డ్ వేకెన్సీ | మొత్తము |
|---|---|---|---|---|
| 1 | వార్డు అమినిటి సెక్రెటరీ | 43 | 78 | 121 |
| 2 | వార్డు ఎడ్యుకేషన్ & డేటా ప్రాసెసింగ్ సెక్రెటరీ | 31 | 231 | 262 |
| 3 | వార్డు ప్లానింగ్ & రెగ్యులర్ సెక్రెటరీ | 35 | 85 | 120 |
| 4 | వార్డు శానిటేషన్ & ఎన్విరాన్ మెంట్ సెక్రెటరీ | 43 | 184 | 227 |
| 5 | వార్డు వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ సెక్రెటరీ | 3 | 232 | 235 |
| 6 | వార్డు అడ్మిన్ సెక్రెటరీ | 13 | 143 | 156 |
| | మొత్తము | 168 | 953 | 1121 |

# కరెంటును స్టోర్ చేసుకుని క్యాష్ చేసుకోవచ్చు మార్కెట్లోకి కొత్త ప్రొడక్ట్.. ధర ఎంతంటే?




ఎలక్ట్రిక్ టూవీలర్స్ తయారీ సంస్థ ప్యూర్ సరికొత్త రంగంలోకి అడుగుపెట్టింది. ఇళ్లలో, వాణిజ్య ప్రదేశాలలో, గ్రిడ్ స్థాయిలో ఉపయోగించే ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్స్ 'ప్యూర్-పవర్' పేరుతో మార్కెట్‌లోకి తెచ్చింది. ఈ ఉత్పత్తులు విద్యుత్తును నిల్వ చేసి అవసరానికి తగినట్లు వాడుకోడానికి వీలు కల్పిస్తాయి. సాధారణ యూపీఎస్‌లలో ఉండే లెడ్ ఆక్సైడ్ బ్యాటరీలకు బదులుగా అత్యాధునిక లిథియం-అయాన్ బ్యాటరీలను ఉపయోగిస్తాయి. సౌర విద్యుత్తు వంటి సంప్రదాయేతర ఇంధన వనరుల నుంచి వచ్చే విద్యుత్తును అదనపు పరికరాలు లేకుండా నిల్వ చేయగలవు. ఉదాహరణకు, ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 'ప్యూర్-పవర్: హోం'ను వాడితే, ఇంటికి కావలసిన విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవడమే కాకుండా మిగిలిన విద్యుత్తును ప్రభుత్వానికి అమ్మవచ్చు. నీతీ ఆయోగ్ సభ్యుడు, డీఆర్‌డీవో మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వి.కె.సారస్వత్ మంగళవారం హైదరాబాద్‌లోని నోవోటెల్‌లో ఈ ఉత్పత్తులను లాంఛనంగా ప్రారంభించారు. ప్యూర్ సంస్థ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నిశాంత్ దొంగరి మాట్లాడుతూ, "దేశమంతటా రానున్న 18 నెలల్లో 300 మంది డీలర్ల ద్వారా 'ప్యూర్-పవర్' ఉత్పత్తులను మార్కెట్ చేయనున్నాము" అని తెలిపారు. ఈ ఉత్పత్తులు యూపీఎస్‌లతో పోలిస్తే ఎన్నో విధాలుగా ప్రత్యేకమైనవని, నానో పీసీఎం మెటీరియల్ ద్వారా భద్రతను పెంచామని చెప్పారు. ప్రస్తుతం రెండు రకాలను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నామని, గ్రిడ్ స్థాయిలో విద్యుత్తును నిల్వ చేసే 'ప్యూర్-పవర్: గ్రిడ్'ను వచ్చే ఏడాది లాంచ్ చేస్తామన్నారు. ఇళ్లలో, అపార్ట్‌మెంట్లలో వాడేందుకు 'ప్యూర్-పవర్: హోం' 3 కిలోవోల్ట్ ఆంపియర్ (కేవీఏ), 5 కేవీఏ, 15 కేవీఏ సామర్థ్యాల్లో లభిస్తుందని, ధర రూ.74,999 నుంచి ప్రారంభమవుతుందని వివరించారు. దుకాణాలు, కార్యాలయాలు, టెలికాం టవర్స్ కోసం 25 కేవీఏ నుంచి 100 కేవీఏ సామర్థ్యం గల 'ప్యూర్-పవర్ కమర్షియల్'ను అందుబాటులోకి తెస్తున్నామని నిశాంత్ చెప్పారు. ఈ ఉత్పత్తులు డీజిల్ జనరేటర్ల అవసరాన్ని తగ్గిస్తాయని తెలిపారు. గ్రిడ్ స్థాయిలో విద్యుత్తును నిల్వ చేసే మూడో ఉత్పత్తి 'ప్యూర్-పవర్: గ్రిడ్' 20 అడుగుల పొడవైన కంటెయినర్‌లో ఇమడగలదని, దీనిలో నాలుగు మెగావాట్ల విద్యుత్తును నిల్వ చేయవచ్చని వివరించారు. సోలార్ పార్కుల్లో దీనిని ఏర్పాటు చేస్తే, విద్యుత్తు డిమాండ్ తక్కువగా ఉన్న సమయంలో ఉత్పత్తి చేసిన విద్యుత్తును ఎక్కువ డిమాండ్ ఉన్న సమయంలో సరఫరా చేయడానికి వీలవుతుందన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి ఈ ఉత్పత్తులను బుక్ చేసుకోవచ్చని, నెలాఖరు నుంచి డెలివరీ మొదలవుతుందని తెలిపారు.

### దేశ అభివృద్ధికి కీలకం

2070 నాటికి కర్బన్ ఉద్గారాలను సున్నాస్థాయికి తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాల్లో విద్యుత్తు వాహనాలతోపాటు 'ప్యూర్-పవర్' లాంటి ఉత్పత్తులు ఎంతగానో ఉపయోగపడతాయని నీతీ ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ స్పష్టం చేశారు. 2030 నాటికి వాహనాల్లో 40 శాతం విద్యుత్తుతో నడిచేలా చేయాలని ప్రభుత్వం తీర్మానించిందని, కోటి ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని సంకల్పించిందని వివరించారు. అయితే, ప్రస్తుతం దేశంలో విద్యుత్తు వాహనాల సంఖ్య ఇరవై లక్షలకు మించడం లేదని తెలిపారు. విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ కోసం గ్రిడ్‌ను వాడితే గ్రిడ్‌పై అధిక భారం పడుతుందని, ఈ సమస్యను పరిష్కరించడానికి 'ప్యూర్-పవర్' లాంటి ఉత్పత్తులకు ప్రాధాన్యత ఏర్పడుతోందని అన్నారు. బ్యాటరీల ధరలను తగ్గించేందుకు, మరింత సమర్థవంతమైన వాటిని తయారు చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఫలిస్తే మరింత ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్యూర్ సంస్థ సహ వ్యవస్థాపకుడు రోహిత్ వదేరా తదితరులు పాల్గొన్నారు.

## పసిడి ప్రియులకు షాక్.. ఒక్కరోజులోనే భారీగా పెరిగిన బంగారం ధరలు..



గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే.. నెల క్రితం లక్ష మార్కు దాటేసిన బంగారం ధరలు.. ఆ తర్వాత అంతగా దూకుడు కొనసాగించలేదు. ఆ తర్వాత ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చాయి.. ఈ క్రమంలోనే మంగళవారం తగ్గిన బంగారం ధరలు.. బుధవారం భారీగా పెరిగాయి.. ఒక్కరోజే పసిడి ధర దాదాపుగా రూ.2400 పెరిగింది. లక్ష మార్కు దాటిన తర్వాత.. నెల వ్యవధిలో ధరలు ఇంతలా పెరగడం ఇదే మొదటిసారి.. బుధవారం బులియన్ మార్కెట్ ప్రకారం..24 క్యారెట్ల పసిడి ధర పది గ్రాములపై రూ.2400 మేర ధర పెరిగి రూ.97,420 గా ఉంది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 2,200 మేర ధ పెరిగి రూ.89,300 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.100 మేర ధర తగ్గి.. రూ.96,900 లుగా ఉంది.

**బంగారం, వెండి ధరలు..**

హైదరాబాద్ లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,420గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,300లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,07,900లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,420గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,300లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,07,900లుగా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,450, 24 క్యారెట్ల ధర రూ.97,570 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల ధర రూ.97,420 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల రేటు రూ.97,420 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల ధర రూ.97,420 గా ఉంది.

## ఎగుమతులతో ఇతర దేశాల మతిపోగొడుతున్న భారత్.. ఆ రంగంలో వేగంగా వృద్ధి



భారతదేశంలో ఇటీవల కాలంలో ఎగుమతుల రంగం వేగంగా వృద్ధి సాధిస్తుంది. భారతదేశంలో వృద్ధి చూసి ఇతర దేశాలు షాక్ అవుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా దేశంలో పీఎల్ఐ స్కీమ్ లాంచ్ చేశాక తయారీ రంగం వేగంగా వృద్ధి సాధిస్తుంది. దీంతో ఎగుమతులు కూడా భారీగా పెరిగాయి. స్మార్ట్ ఫోన్స్ ఎగుమతులు దేశంలో ఆకర్షణీయ వృద్ధిని సాధించాయి. ఇటీవల విడుదలైన డేటా ప్రకారం దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి సాంప్రదాయ ఎగుమతులను అధిగమించి భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు గత మూడేళ్లల్లో బాగా పెరిగాయి. అమెరికాకు దాదాపు ఐదు రెట్లు, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2023-24లో 15.57 బిలియన్ల డాలర్లు, 2022-23లో 10.96 బిలియన్ల డాలర్ల నుంచి 2024-25లో 24.14 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో అత్యధిక వృద్ధిని నమోదు చేసిన మొదటి ఐదు దేశాలు అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్‌గా ఉన్నాయి. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 2022-23లో 2.16 బిలియన్ల డాలర్ల నుంచి 2023-24లో 5.57 బిలియన్ల డాలర్లకు, 2024-25లో 10.6 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఎగుమతుల విషయంలో జపాన్‌లో కూడా గణనీయమైన ఎగుమతి వృద్ధి నమోదైంది. ఈ దేశానికి ఎగుమతులు 2022-23లో 120 మిలియన్ల డాలర్లకు నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 520 మిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ వేగవంతమైన పెరుగుదల వల్ల స్మార్ట్‌ఫోన్లు భారతదేశంలో అత్యధికంగా ఎగుమతి చేసిన వస్తువుల్లో ఒకటిగా మారిందని. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి ఎగుమతులను అధిగమించడానికి దోహదపడిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం వంటి ప్రభుత్వ పథకాల వల్ల వృద్ధి వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. 'మేక్ ఇన్ ఇండియా' సర్వీస్ నివేదిక ప్రకారం 2024లో భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్, సామ్‌సంగ్ దాదాపు 94 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2024లో మేడ్-ఇన్- ఇండియా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు సంవత్సరానికి 6 శాతం పెరిగాయి. 2025లో భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ తయారీ వృద్ధి అంచనా 2025లో రెండంకెలలో పెరుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## ఇది కదా కావాల్సింది.. భారీగా తగ్గిన బంగారం ధరలు.. హైదరాబాద్, విజయవాడలో తులం ఎంత ఉందంటే..



ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. గత నెల తులం బంగారం లక్షదాటేసింది. అయితే చూస్తుండగానే బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. స్టాక్‌మార్కెట్ల జోరుతో దిగివవస్తోంది బంగారం ధర. ఆల్‌టైమ్ హై నుంచి దాదాపు 7వేల రూపాయల మేర పసిడి ధర తగ్గింది. ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. మంగళవారం తులం బంగారంపై రూ.500 మేర ధర తగ్గింది. 22 క్యారెట్ల బంగారం పదిగ్రాములపై రూ.450, 24 క్యారెట్లపై రూ.490 మేర ధర తగ్గింది. వెండి కిలోపై రూ.1000 మేర ధర తగ్గింది.

**ప్రస్తుతం బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే**

హైదరాబాద్ 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 87,100లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,08,000లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 87,100, 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,08,000లుగా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,250, 24 క్యారెట్ల ధర రూ.95,170 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల ధర రూ.95,020 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల రేటు రూ.95,020 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల ధర రూ.95,020 గా ఉంది.

## విజయవాడ టూ తిరుపతి.. ఇకపై నాలుగున్నర గంటలే.. రయ్..రయ్‌మని దూసుకెళ్లొచ్చు



విజయవాడ ప్రయాణీకులకు గుడ్ న్యూస్. ఇకపై విజయవాడ టూ తిరుపతి ప్రయాణం మరింత తగ్గనుంది. కేవలం నాలుగున్నర గంటల్లోనే మీరు శ్రీవారి దర్శనానికి వెళ్లొచ్చు. అదేంటో మరి.! ఆ విషయం ఈ వార్తలో చూసేద్దాం పదండి.! ఓ సారి లుక్కేయండి మరి. విజయవాడ-బెంగళూరు మధ్య కొత్త వందేభారత్ ట్రైన్ పట్టాలెక్కనుంది. అదేంటి.! బెంగళూరుకు వందేభారత్ అయితే.. తిరుపతి టైటిల్‌లో పెట్టారనుకుంటున్నారా.! వయా తిరుపతి మీదుగా వెళ్లే ఈ ట్రైన్ శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్ అందించనుంది. తిరుమల వెళ్లే భక్తులను తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు చేర్చనుంది. ఇప్పటికే విజయవాడ-బెంగళూరు వందేభారత్ ట్రైన్ నడిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇది తొమ్మిది గంటల్లోనే గమ్యస్థానం చేరుకోనుంది. 7 %ూజ% చైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ బోగీలతో ఈ ట్రైన్ నడపనున్నట్లు తెలుస్తోంది. ఈ వందేభారత్ ట్రైన్ మంగళవారం మినహా వారంలో మిగిలిన ఆరు రోజులు నడవనుంది. ట్రైన్ నెంబర్ 20711తో విజయవాడలో ఇది ఉదయం 5.15 గంటలకు బయల్దేరి.. ఎస్ఎంవీటీ బెంగళూరుకి 14.15 గంటలకు చేరుకుంటుంది. అలాగే తిరుగు ప్రయాణంలో 20712 నెంబర్‌తో బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు స్టార్ట్ అయి.. విజయవాడకు 23.45 గంటలకు చేరుకుంటుంది. తెనాలి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, కృష్ణరాజపురం స్టాప్‌లు కాగా.. విజయవాడ(ఉదయం 5.15) నుంచి తిరుపతి(ఉదయం 9.45)కి కేవలం నాలుగున్నర గంటలు మాత్రమే ప్రయాణం ఉండనుంది. ఇప్పటివరకు విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేవారికి ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, మూడు రోజులు మాత్రమే నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ వందేభారత్ రైలు వస్తే.. ఇకపై ఆ ప్రయాణీకుల కష్టాలు తీరనున్నట్టే.విజయవాడ టూ తిరుపతి.. ఇకపై నాలుగున్నర గంటలే.. రయ్..రయ్‌మని దూసుకెళ్లొచ్చు విజయవాడ ప్రయాణీకులకు గుడ్ న్యూస్. ఇకపై విజయవాడ టూ తిరుపతి ప్రయాణం మరింత తగ్గనుంది. కేవలం నాలుగున్నర గంటల్లోనే మీరు శ్రీవారి దర్శనానికి వెళ్లొచ్చు. అదేంటో మరి.! ఆ విషయం ఈ వార్తలో చూసేద్దాం పదండి.! ఓ సారి లుక్కేయండి మరి. విజయవాడ-బెంగళూరు మధ్య కొత్త వందేభారత్ ట్రైన్ పట్టాలెక్కనుంది. అదేంటి.! బెంగళూరుకు వందేభారత్ అయితే.. తిరుపతి టైటిల్‌లో పెట్టారనుకుంటున్నారా.! వయా తిరుపతి మీదుగా వెళ్లే ఈ ట్రైన్ శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్ అందించనుంది. తిరుమల వెళ్లే భక్తులను తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు చేర్చనుంది. ఇప్పటికే విజయవాడ-బెంగళూరు వందేభారత్ ట్రైన్ నడిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇది తొమ్మిది గంటల్లోనే గమ్యస్థానం చేరుకోనుంది. 7 %ూజ% చైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ బోగీలతో ఈ ట్రైన్ నడపనున్నట్లు తెలుస్తోంది. ఈ వందేభారత్ ట్రైన్ మంగళవారం మినహా వారంలో మిగిలిన ఆరు రోజులు నడవనుంది. ట్రైన్ నెంబర్ 20711తో విజయవాడలో ఇది ఉదయం 5.15 గంటలకు బయల్దేరి.. ఎస్ఎంవీటీ బెంగళూరుకి 14.15 గంటలకు చేరుకుంటుంది. అలాగే తిరుగు ప్రయాణంలో 20712 నెంబర్‌తో బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు స్టార్ట్ అయి.. విజయవాడకు 23.45 గంటలకు చేరుకుంటుంది. తెనాలి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, కృష్ణరాజపురం స్టాప్‌లు కాగా.. విజయవాడ(ఉదయం 5.15) నుంచి తిరుపతి(ఉదయం 9.45)కి కేవలం నాలుగున్నర గంటలు మాత్రమే ప్రయాణం ఉండనుంది. ఇప్పటివరకు విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేవారికి ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, మూడు రోజులు మాత్రమే నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ వందేభారత్ రైలు వస్తే.. ఇకపై ఆ ప్రయాణీకుల కష్టాలు తీరనున్నట్టే.

## గ్యాస్ సిలిండర్ సబ్సిడీ డబ్బులు అకౌంట్లోకి రాలేదా..? అసలు కారణం ఇదే!



ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. అందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'దీపం' పథకం ఒకటి. ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లపై రాయితీ డబ్బులు జమ అవుతాయి. అయితే, కొందరు లబ్ధిదారుల ఖాతాల్లో ఈ డబ్బులు సకాలంలో పడటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. అసలు ఈ ఆలస్యానికి కారణం ఏమిటి? ప్రభుత్వం ఈ సమస్యపై ఎలాంటి వివరణ ఇస్తోంది? మీ రాయితీ సొమ్ము ఎందుకు జమ కాలేదో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'దీపం' పథకం కింద గ్యాస్ సిలిండర్లపై రాయితీ డబ్బులు విడుదల చేస్తోంది. అయితే, కొంతమంది లబ్ధిదారులకు ఈ డబ్బులు సకాలంలో జమ కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఆలస్యానికి గల కారణాలను, ప్రభుత్వం నుంచి అందిన వివరణను పరిశీలిద్దాం.

**ఆలస్యానికి ప్రధాన కారణాలు:**

సాంకేతిక సమస్యలు: ప్రభుత్వం చెబుతున్న దాని ప్రకారం, లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కావడంలో సాంకేతిక లోపాలు ప్రధాన కారణం. ముఖ్యంగా రెండో విడత సిలిండర్లకు సంబంధించిన రాయితీ డబ్బులు విడుదల చేయడంలో ఇవి తలెత్తాయి. ఆధార్ లింక్, పూర్తి కాకపోవడం: మీ ఆధార్ కార్డు బ్యాంకు ఖాతాకు లింక్ చేయకపోవడం లేదా ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్ల కూడా డబ్బులు జమ కావడంలో జాప్యం జరుగుతుంది.

**ప్రభుత్వం హామీ ఏమిటి?**

అధికారులు చెబుతున్న దాని ప్రకారం, తొలి విడతలో డబ్బులు పొందిన వారందరికీ రెండో విడత రాయితీ డబ్బులు తప్పకుండా అందుతాయి. సాంకేతిక సమస్యల కారణంగానే ఈ నిధుల విడుదల ఆలస్యమైందని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని, డబ్బులు ఖాతాల్లో జమ అవుతాయని వారు స్పష్టం చేస్తున్నారు.

**తీసుకోవాల్సిన చర్యలు:**

గతంలో డబ్బులు రాని లబ్ధిదారులు, లేదా ప్రస్తుతం ఆలస్యమవుతున్నవారు తమ బ్యాంకు ఖాతాను ఆధార్‌తో లింక్ చేయించుకోవాలని, అలాగే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని అధికారులు సూచిస్తున్నారు. కాబట్టి, మీ ఖాతాలో గ్యాస్ రాయితీ డబ్బులు జమ కాకపోయినా కంగారు పడాల్సిన అవసరం లేదు అని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. సాంకేతిక సమస్యలు పరిష్కారమై, అర్హులైన ప్రతి ఒక్కరికీ డబ్బులు అందుతాయని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన రాయితీ డబ్బులను ఒకేసారి చెల్లించే అంశంపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## ఈ బుల్లి ఎస్‌యూవీలు భలే బాగున్నాయ్.. దాదాపు ఒకే ఫీచర్లతో రెండు కార్లు

మన దేశంలోని కార్ల మార్కెట్ లో వివిధ కంపెనీల మధ్య పోటీ నెలకొంది. ప్రజల అవసరాలు, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా వివిధ మోడళ్ల వాహనాలు తయారవుతున్నాయి. నేటి కాలంలో మధ్యతరగతి ప్రజలు కూడా కార్లను వినియోగిస్తున్నారు. వారి ఆదాయ స్థాయికి అనుగుణంగా అందుబాటు ధరల్లో లభించడమే దీనికి కారణం. పెట్రోలు, డీజిల్, సీఎన్జీ, ఎలక్ట్రిక్.. ఇలా అనేక విభాగాల్లో కార్లు సందడి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేయగలిగే కార్లలో సిట్రోయెన్ సీ3, టాటా పంచ్ ముందుంటాయి. సీఎన్జీ విభాగంలో కూడా వీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. వీటి మధ్య తేడాలు, ధర, ఇతర ప్రత్యేకతలను ఇప్పుడు తెలుసుకుందాం ఫ్రెంచ్ కంపెనీ నుంచి విడుదలైన సిట్రోయన్ సీ3 కారును మన దేశ మార్కెట్ కు అనుగుణంగా తయారు చేశారు. దీన్ని ఇటీవల సీఎన్జీ పవర్ ట్రెయిన్ ఎంపికతో ఆధునీకరించారు. అయితే సీఎన్జీ కిట్లను డీలర్ స్థాయిలో ఇన్ స్టాల్ చేస్తారు. మార్కెట్ లో ప్రస్తుతం ఉన్న మారుతీ బాలెనో, ఇతర ప్రీమియం హ్యచ్ బ్యాక్ లకు సిట్రోయెన్ సీ3 పోటీగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా టాటా పంచ్ తో ప్రధాన పోటీ ఉంటుంది. ఎందుకంటే ఇవి రెండింటినీ బేబీ ఎస్ యూవీలుగా భావించవచ్చు. స్టైల్, పవర్ ట్రెయిన్, ఇతర లక్షణాలలో ఒకే విధంగా కనిపిస్తాయి.

**ధరజి**

సిట్రోయెన్ సీ3 కారు రూ.6.23 లక్షల(ఎక్స్ షోరూమ్)కు అందుబాటులోకి వచ్చింది. అదనంగా మరో రూ.93 వేలు చెల్లించి సీఎన్జీ కిట్ ను ఏర్పాటు చేసుకోవచ్చు. 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ కలిగిన లైవ్, ఫీల్, ఫీల్ (ఓ), ఫైన్ వేరియంట్ల కోసం ప్రత్యేకంగా ఈ కిట్లను తయారు చేశారు.




టాటా పంచ్ ఐసీఎన్జీ కారు ధర రూ.7.30 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది.

**ప్రత్యేకతలుజి**

సిట్రోయెన్ సీ3 కారులో 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దీనికి ఐదు స్పీడ్ గేర్ బాక్స్ జత చేశారు. ఇంజిన్ నుంచి రూ.81 బీహెచ్ పీ, 115 ఎన్ ఎం టార్కు విడుదల అవుతుంది. ఇక సీఎన్ జీ ఎంపికతో వాస్తవ అవుట్ పుట్ ను కంపెనీ తెలపలేదు. అయితే ఫ్యాక్టరీ పరీక్షించిన కిట్లు 28.1 కిలోమీటర్ల వరకూ మైలేజీ ఇస్తాయని చెబుతున్నారు. టాటా పంచ్ లో 1.2 లీటర్ల మూడు సిలిండర్ల ఇంజిన్ ఏర్పాటు చేశారు. పెట్రోలుతో నడిచేటప్పుడు 84.82 బీహెచ్ పీ శక్తి, 113 ఎన్ఎం టార్కును ఉత్పత్తి చేస్తుంది. సీఎన్ జీలో వాడినప్పుడు అవుట్ పుట్ 72.39 బీహెచ్పీ, టార్క్ 103 ఎన్ఎంకి తగ్గుతుంది. 5 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్, లేదా 5 స్పీడ్ ఏఎంటీకి ఇంజిన్ ను జత చేశారు. టాటా పంచ్ ప్యూర్ ఐసీఎన్ జీ సుమారు 26.99 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది.

**తక్కువ ఖర్చు**

సాధారణంగా పెట్రోలు, డీజిల్ తో కార్లు నడుస్తాయి. ఇటీవల ఎలక్ట్రిక్ కార్లకు కూడా డిమాండ్ పెరిగింది. అయితే పెట్రోలు, డీజిల్ ధరలు మండిపోతుండడంతో మధ్యతరగతి ప్రజలకు కారు నిర్వహణ భారంగా మారింది. ఈ నేపథ్యంలో సీఎన్ జీ వాహనాలు మంచి ప్రత్యామ్నాయంగా మారాయి. పెట్రోలు, డీజిల్ తో పోల్చితే సీఎన్ జీ ఖర్చు తక్కువ. అలాగే ఎక్కువ మైలేజీని అందిస్తాయి. పర్యావరణానికి కూడా ఏమాత్రం నష్టం కలిగించవు. ఈ నేపథ్యంలో సీఎన్ జీ వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఇష్టపడుతున్నారు.

## కొండ ప్రాంతాలకు కారులో వెలుతున్నారా..? ఈ చిట్కాలు పాటించడం మస్ట్..!



వివిధ ప్రాంతాలలో పర్యటించి, అక్కడి ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించడానికి చాలా మంది ఇష్టపడతారు. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి కారులో దూర ప్రాంతాలకు వెళ్లాలని కోరుకుంటారు. నేటి ఆధునిక జీవన విధానంలో ఒత్తిడి నుంచి ఉపశమనానికి ఇలాంటి యాత్రలు ఎంతో ఉపయోగపడతాయి. సాధారణంగా ఎత్తయిన ప్రదేశాలు, కొండలు, గుట్టలు, మెలికలు తిరిగే రహదారులపై ప్రయాణం చాలా బాగుంటుంది. అయితే మైదానాల్లో కారును నడపటానికి, కొండల్లో డ్రైవింగ్ చేయడానికి మధ్య చాలా తేడా ఉంటుంది. కొండల్లో కారు నడిపేటప్పుడు కొన్ని సవాళ్లు ఎదురవుతాయి. వాటితో అప్రమత్తంగా ఉండకపోతే పెను ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకుందాం.

**లైట్లు, హారన్**

కొండల్లో కారులో నడిపేటప్పుడు హారన్, హెడ్ లైట్లు తప్పనిసరిగా వినియోగించాలి. ముఖ్యంగా హెయిర్ పిన్ బెండ్, బ్లైండ్ కర్వ్ సమీపించేటప్పుడు హారన్ కొట్టాలి. దాని వల్ల ఎదురుగా వచ్చే ఇతర వాహనాలను అప్రమత్తం చేయవచ్చు. అలాగే కొండల్లో పొగమంచు ఎక్కువగా ఉండడం వల్ల దారి స్పష్టంగా కనిపించదు. ఈ సమయంలో హెడ్ లైట్లు, ఫాగ్ లైట్లు వేయడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలతో ఎలాంటి ఇబ్బంది ఉండదు.

**ఒత్తిడి**

మీరు చిన్నకారు, లేదా పాత కారులో వెళుతున్నప్పుడు ఇంజిన్ పై ఎక్కువ ఒత్తిడి పెంచకూడదు. ఓవర్ లోడుతో ప్రయాణించడం వల్ల కూడా ఇబ్బంది కలుగుతుంది. ఇంజిన్ నుంచి బ్యాటరీకి శక్తి వస్తుంది. కారులో బ్యాటరీ ద్వారా పనిచేసే ఉపకరణాలను వినియోగించడం వల్ల బ్యాటరీపై, చివరకు ఇంజిన్ పై ఒత్తిడి పడుతుంది. ఇలాంటి సమయంలో కారులోని ఏసీని ఆఫ్ చేయడం మంచిది.

**బంగారం ప్రియులకు షాక్.. మళ్లీ పెరుగుతున్న ధరలు.. తులం ఎంత ఉందంటే**

**ఓవర్ టేక్**

కొండలు, ఎత్తయిన ప్రదేశాల్లో రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు ముందు వాహనాలను ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నించకూడదు. దానివల్ల ఎదుట వచ్చే వాహనాలతో పాటు మీకు కూడా ప్రమాదం జరగొచ్చు. కొండలపై ఎత్తయిన రోడ్లకు పక్కనే లోతయిన ప్రదేశాలు ఉంటాయి. ముందు వాహనాన్ని ఓవర్ టేక్ సమయంలో ఏమాత్రం తేడా వచ్చినా పల్లపు ప్రాంతాల్లోకి కారు బోల్తా పడే ప్రమాదం ఉంది.

**గేర్ల వినియోగం**


కారును డ్రైవింగ్ చేసేటప్పుడు గేర్లను సక్రమంగా వినియోగించడం చాలా అవసరం. లేకపోతే నియంత్రణ చాలా కష్టమవుతుంది. ఉదాహరణకు మొదటి గేర్ లో ఎత్తుకు వెళితే, అదే గేర్ లో పల్లపు ప్రాంతానికి రావాలి.

**ఇంజిన్ బ్రేకింగ్**

కొండలపై ఎత్తయిన ప్రాంతాల నుంచి కిందకు వెళ్లినప్పుడు ఇంజిన్ బ్రేకింగ్ ఇంజిన్ బ్రేకింగ్ వినియోగించడం ఉపయోగంగా ఉంటుంది. బ్రేక్ పెడల్ వాడితే బ్రేక్ ప్యాడ్లు త్వరగా వేడెక్కుతాయి. దీని వల్ల ఒక్కోసారి బ్రేకులు పనిచేయకపోవచ్చు. ఇంజిన్ బ్రేకింగ్ వల్ల అలాంటి ఇబ్బందులు ఉండవు.

## భారీ తగ్గింపు ధరకే బెస్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్..అసలైన ఆఫర్ ఇదే.!

ప్రస్తుతం మన దేశంలో ఎలక్ట్రిక్ స్కూటర్ల హవా నడుస్తోంది. ఎక్కడ చూసినా ఇ- స్కూటర్లు, ఇ- బైక్‌లు పరుగులు పెడుతున్నాయి. పల్లెల నుంచి పట్టణాల వరకూ వీటి వినియోగం పెరిగింది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. ప్రముఖ కంపెనీలన్నీ ఇ-విభాగంలో ద్విచక్ర వాహనాలను విడుదల చేస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈవీ స్కూటర్స్‌లో అనేక ఫీచర్లను ప్రవేశపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో టీవీఎస్ కూడా తన ఎలక్ట్రిక్ వాహనాలను విస్తరించుకుంటూ పోతోంది. మార్కెట్‌లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకోవడానికి కృషి చేస్తోంది. ముఖ్యంగా తన ఐక్యూబ్ పోర్టుపోలియోను విస్తరించుకుంటూ పోతోంది. దానిలో కొత్త వేరియంట్లను విడుదల చేస్తోంది. అలాగే ధరలను తగ్గించి కొనుగోలుదారులకు మరింత అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రయాణ అవసరాల కోసం ఎలక్ట్రిక్ స్కూటర్‌ను కొనుగోలు చేయాలనుకుంటున్నారా, అందుబాటు ధరలో ఉండే స్కూటర్ కోసం ఎదురు చూస్తున్నారా, ఏమైనా తగ్గింపు లభిస్తే బాగుంటుందని భావిస్తున్నారా.. అయితే మీ నిరీక్షణకు తెర దింపేయ్యండి. వెంటనే



స్కూటర్ కొనుగోలుకు ముహూర్తం పెట్టేసుకోండి. ఎందుకంటే ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ తన ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్లపై భారీ తగ్గింపును ప్రకటించింది. అత్యంత తక్కువ ధరకు బెస్ట్ బ్రాండ్ ఈవీ కొనుగోలు చేయాలనుకునేవారికి ఇదే మంచి అవకాశం. ఈ నేపథ్యంలో ఐక్యూబ్‌పై అందిస్తున్న తగ్గింపు ధరలను తెలుసుకుందాం. టీవీఎస్ ఐక్యూబ్ స్కూటర్‌కు మన దేశంలో మంచి డిమాండ్ ఉంది. ప్రముఖ బ్రాండ్ కావడంతో విక్రయాలు జోరుగా సాగుతున్నాయి ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ఐదు వేర్వేరు ట్రిమ్ లెవెల్స్‌లో అందుబాటులో ఉంది. 2.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ తో వచ్చే స్కూటర్‌ను బేసిక్ వేరియంట్ అంటారు. అయితే దీని ధరలో కంపెనీ ఎలాంటి మార్పు చేయలేదు. 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తున్న ఐక్యూబ్ ఐ వేరియంట్ ధర రూ.1.56 లక్షల నుంచి రూ.1.40 లక్షలకు తగ్గింది. 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ కలిగిన ఐక్యూబ్ ఎస్‌టీ వేరియంట్ రూ.1.50 లక్షలకు అందుబాటులోకి వచ్చింది. గతంలో రూ.1.65 లక్షలు ఉండేది. ఐక్యూబ్ ఎస్‌టీ (5.3 కేడబ్ల్యూహెచ్) వేరియంట్ బ్యాటరీ సామర్థ్యం పెరిగింది. గతంలో 5.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఉండేది. అలాగే ధర రూ.1.85 లక్షల నుంచి రూ.1.59 లక్షలకు తగ్గింది. సింగిల్ చార్జింగ్‌పై సుమారు 212 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. పైన తెలిపినవన్నీ ఎక్స్ షోరూమ్ ధరలు. ఎలక్ట్రిక్ వెహికల్స్‌పై రాష్ట్ర ప్రభుత్వాల ఇచ్చే సబ్సిడీ కారణగా వివిధ నగరాల్లో ధరలు మారే అవకాశం ఉంది.

# యాంకర్ సూసైడ్ కేసులో ట్విస్ట్..
# కళ్ళని దానం చేసిన స్వేచ్ఛ



ప్రముఖ టీవీ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య అందరు ఉలిక్కిపడేలా చేసింది. ఎంతో చలాకీగా ఉండే స్వేచ్ఛ ఇలా ఆకస్మిక మరణం చెందుతుందని ఎవరు ఊహించలేదు. స్వేచ్ఛ ఆత్మహత్య అనంతరం పూర్ణ చంద్ర నాయక్ అనే వ్యక్తి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు వార్తలు వస్తున్నాయి. స్వేచ్ఛకి గతంలోనే వివాహం కాగా, ఆమె తన భర్త నుండి విడిపోయి పూర్ణ చంద్రతో ఉంటున్నట్లు సమాచారం. అయితే స్వేచ్ఛ, పూర్ణ చంద్రనాయక్ మధ్య కొన్నాళ్లుగా విభేధాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఆయనతో కలిసి ఉండలేనని స్వేచ్ఛ ఇటీవలే తన తల్లిదండ్రులకు తెలిపినట్లు వార్తలు వస్తున్నాయి. పెళ్లి చేసుకుంటానని స్వేచ్ఛకు మాట ఇచ్చిన పూర్ణ చంద్ర కాలయాపన చేస్తున్న నేపథ్యంలో ఇద్దరి మధ్య గొడవ జరిగి , ఈ విషయంలోనే స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్వేచ్ఛ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్వేచ్ఛ మృతిపై తండ్రి శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన కూతురు చావుకు పూర్ణచందర్ అనే వ్యక్తి కారణమంటూ కామెంట్ చేశారు. మూడు సంవత్సరాల నుంచి తన కూతురు వెంట పూర్ణచందర్ పడ్డాడని.. అతడి వేధింపుల వల్లనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని చెప్పుకొచ్చాడు. నా కూతురు పెళ్లికి అంగీకరించిన కూడా ఇద్దరి మధ్య చాలా సార్లు గొడవ జరిగింది. ఇటీవల గొడవలు పీక్స్‌కి చేరడంతో పూర్ణచందర్‌తో కలిసి ఉండను అని పూర్ణ తేల్చి చెప్పింది. జూన్ 26న ఇద్దరికీ గొడవ జరిగితే నన్ను ఇంటికి రమ్మని పిలిచింది. అప్పుడు నేను వెళ్లగా .. పూర్ణచందర్‌తో నేను రిలేషన్ లో ఉండలేను అని చెప్పుకొచ్చింది . పూర్ణచందర్ వేధింపుల వల్ల నా కూతురు తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్య చేసుకుంది అంటూ తండ్రి శంకర్ తీవ్ర ఆవేదన చెందారు. ఇక గాంధీ ఆసుపత్రిలో స్వేచ్ఛ పోస్ట్ మార్టం పూర్తి కాగా, స్వేచ్ఛ కుటుంబ సభ్యులు.. ఆమె కళ్లను దానం చేశారు.

## శోభితతో వైవాహిక జీవితంపై తొలిసారి స్పందించిన నాగ చైతన్య



సమంతని ప్రేమించి పెళ్లి చేసుకున్న నాగ చైతన్య కొద్ది రోజులకి ఆమెకి విడాకులు ఇచ్చి తెలుగు అమ్మాయి శోభిత ధూళిపాళ్లని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గత ఏడాది పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్న ఈ జంట ఎంతో అన్యోన్యంగా జీవిస్తున్నారు. వృత్తిపరంగా ఎంత బిజీగా ఉన్నా, తమ వైవాహిక బంధాన్ని బలంగా ఉంచుకోవడానికి కొన్ని ప్రత్యేకమైన నియమాలను పాటిస్తున్నామని పేర్కొన్నారు నాగ చైతన్య. ఓ ప్రముఖ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, తన పర్సనల్ లైఫ్, వృత్తిపరమైన ఆసక్తుల గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు నాగ చైతన్య. వివాహం తర్వాత జీవితం ఎంతో ఆనందంగా సాగుతోంది. వృత్తిపరంగా మేమిద్దరం కూడా క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ, మా బంధాన్ని కాపాడుకోవడానికి కొన్ని నియమాలను పాటిస్తున్నాం అని చెప్పుకొచ్చారు చైతన్య. హైదరాబాదులో ఉన్నప్పుడు ఉదయం మరియు రాత్రి భోజనాన్ని కలిసి చేయాలని నిర్ణయించుకున్నామంటూ చైతన్య వివరించారు. అలా చేయడం వలన మేమిద్దరం కలిసి ఎక్కువ సమయం గడిపేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. వారాంతాలలో మాత్రం తనకు ఇష్టమైనట్లుగా సమయం గడపడం, ఇంట్లో మూవీ నైట్ ప్లాన్ చేయడం, బయట షికార్లకు వెళ్లడం, లేదా ఇష్టమైన వంటకాలు ఆర్డర్ చేయడం , కలిసి వండడం వంటివి చేస్తానని చెప్పారు. తనకు రేసింగ్ అంటే ఇష్టమని, శోభితకు పుస్తకాలు చదవడం ఇష్టమని తెలిపారు. ఇటీవల నేను శోభితను రేస్‌ట్రాక్‌పై డ్రైవింగ్ నేర్పించాను. ఆమె ఎంతో ఆనందించిందని చెప్పాడు. అంతేకాకుండా తన నిజ జీవిత హీరోల గురించి కూడా చైతన్య వెల్లడించారు. పారిశ్రామికవేత్త రతన్ టాటా తనకు ఎంతో స్ఫూర్తి ఇచ్చిన వ్యక్తిగా, ఆయనను గౌరవిస్తాను అని తెలిపారు, ఎలాన్ మస్క్ జీవిత ప్రయాణం తనను ఆశ్చర్యపరిచేదని చెప్పారు. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ అంటే కూడా తనకు అభిమానం ఉంటుందని తెలియజేశాడు. అంతేకాకుండా తెలుగు సినిమా పరిశ్రమలో దర్శకుడు రాజమౌళిని ఎంతో అభిమానిస్తానని స్పష్టం చేశాడు చైతూ.

## వర్జిన్ భార్య వివాదం.. ఎట్టకేలకు స్పందించిన ప్రియాంక

ఒకప్పుడు సోషల్ మీడియాలో ఈ వార్త నిజమో.. ఏ వార్త నిజం కాదో అనేది తెలిసేది కాదు. ఇప్పుడు వచ్చాక అసలు మనుషులు నిజమో కాదో తెలియకుండా పోయింది. ఇప్పుడున్న కాలంలో సెలబ్రిటీలు ఎంతో ఆచితూచి మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే ఏ చిన్న వాక్యం తప్పుగా మాట్లాడినా కూడా సోషల్ మీడియాలో వచ్చే ట్రోలింగ్ ను తట్టుకోవడం చాలా కష్టం. ఇక కొంతమంది అయితే సెలబ్రిటీలు ఏది చెప్పకపోయినా చెప్పినట్లు %ూ×% ద్వారా వారి ముఖాలను వాడేస్తున్నారు. తాజాగా గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంది. ప్రియాంక చోప్రా.. అమెరికా కోడలిగా మారాకా హాలీవుడ్ సినిమాలకే పరిమితమయ్యింది. ఆంగ్ల ఇంటర్వ్యూలలోనే మాట్లాడడం మొదలుపెట్టింది. అలా ఒక ఇంటర్వ్యూలో ప్రియాంక.. వర్జిన్ వైఫ్ గురించి మాట్లాడింది. 'కన్యగా ఉన్న భార్య కోసం వెతక్కండి. మంచి మర్యాద తెల్సిన భార్య కోసం వెతకండి. కన్యత్వం అనేది ఒక్క రాత్రిలో పోతుంది. మర్యాద జీవితాంతం ఉంటుంది' అని మాట్లాడింది. అయితే ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారడమే కాకుండా ప్రియాంక పై ట్రోలింగ్ కూడా నడించింది. ఇంత పచ్చిగా మాట్లాడడానికి సిగ్గులేదా అని నెటిజన్స్ కామెంట్స్ పెట్టారు. ఈ వ్యాఖ్యలు ప్రియాంక అనలేదు. ఈ విషయాన్నీ ఆమె స్వయంగా వెల్లడించింది. వర్జిన్ వైఫ్ వివాదంపై ప్రియాంక స్పందించింది. అసలు తానెప్పుడూ కూడా ఇలాంటి స్టేట్మెంట్ ఇవ్వలేదని తెలిపింది. సోషల్ మీడియాలో వచ్చే వార్తలను నమ్మొద్దని చెప్పుకొచ్చింది. ' ఇది నేను కాదు, నా వాయిస్ కాదు. ఆన్‌లైన్ లో వస్తున్న ఈ వార్త నిజం కాదు. ఇలాంటి ఫేక్ కంటెంట్ ను సృష్టించి వైరల్ అవ్వడమే సులభమైన మార్గమని కొందరు భావిస్తున్నారు. ఈ వివాదం గురించి సోషల్ మీడియాలో వస్తున్న ఏ వార్త కూడా నిజం కాదు. అలాంటివేమీ నమ్మకండి. అలాంటి కంటెంట్ వస్తే ఒకసారి క్రాస్ చెక్ చేయడానికి ఒక నిమిషం కేటాయించండి. మీకు వచ్చే ప్రతి వార్తను నమ్మవద్దు. ఆన్‌లైన్‌లో సురక్షితంగా ఉండండి' అంటూ చెప్పుకొచ్చింది. దీంతో ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడినట్లే అని చెప్పొచ్చు. ఇకపోతే ప్రస్తుతం ప్రియాంక.. మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న %ూవీదీ%29 లో హీరోయిన్ గా నటిస్తోంది.

## బాలీవుడ్ లో విషాదం.. నటి హఠాన్మరణం



బాలీవుడ్ నటి షెఫాలీ జరీవాలా 42) కన్నుమూశారు. శుక్రవారం (27న ) రాత్రి ఆమెకు గుండె పోటు రావడంతో మరణించినట్టు బాలీవుడ్ మీడియా చెబుతోంది. నాటి 'కాంటా లగా' పాటతో ఆమె దేశవ్యాప్తంగా పాపులర్ అయ్యారు. మీడియా కథనాల ప్రకారం, అనారోగ్యానికి గురైన షెఫాలీని ఆమె భర్త ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించారు. అయితే, ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. 2002లో 'కాంటా లగా' పాటలో నటించిన షెఫాలీ రాత్రి రాత్రికి పాప్ కల్చర్ సెన్సేషన్‌గా మారిపోయారు. ప్రముఖ నటులు సల్మాన్ ఖాన్, అక్షయ్ కుమార్ నటించిన 2004 నాటి 'ముఝ్ సే షాదీ కరోగీ' సినిమాలో కూడా నటించారు. బిగ్ బాస్ 13 సీజన్‌లో కూడా పాల్గొన్నారు. తన కాన్ఫిడెన్స్, క్లారిటీతో జనాలను ఆకట్టుకుని మరోసారి లైమ్ లైట్‌లోకి వచ్చారు. 2015లో ఆమె యాక్టర్ పరాగ్ త్యాగి ని పెళ్లి చేసుకున్నారు. 'నచ్ బలియే' డ్యాన్స్ రియాలిటీ షో 5, 7 సీజన్‌లలో భర్తతో కలిసి పాల్గొన్నారు. చిన్న వయసులో ఆమె కన్నుమూయడం ఇండస్ట్రీ వర్గాలను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆమె అభిమానులు, తోటి నటీనటులు సోషల్ మీడియా ద్వారా సంతాపం తెలియజేస్తున్నారు.

# మరో ఉదయం మూవీ

## కన్నప్ప చిత్రం కోసం అంత మంది
## రెమ్యునరేషన్ లేకుండా నటించారా?



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాగా, ఈ సినిమా పాజిటివ్ టాక్ అందుకుంది. మహాభారత సీరియల్ ఫేమ్ డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను దాదాపు రూ.300 కోట్ల బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఇందులో సీనియర్ నటుడు మోహన్ బాబుతో పాటు ప్రభాస్, మోహన్ బాబు, మోహన్ లాల్, కాజల్, అక్షయ్ కుమార్, ఐశ్వర్య రాజేశ్, శరత్ కుమార్, బ్రహ్మానందం, మధుబాల, యోగిబాబు కీలక పాత్రలు పోషించారు. అలానే విష్ణు కూతుర్లు, కొడుకు అవ్రమ్ సైతం ఈ చిత్రంలో కనిపించి అలరించారు. సినిమా రిలీజ్ తర్వాత చాలా మంది సినీ ప్రియులు ప్రభాస్ ఎంట్రీ.. మోహన్ బాబు యాక్టింగ్.. మోహన్ లాల్, అక్షయ్ కుమార్ పర్ఫార్మెన్స్ గురించే ఎక్కువగా మాట్లాడుకుంటున్నారు. క్లైమాక్స్ చివర్లో 20 నిమిషాలు విష్ణు నటన గూస్ బంప్స్ తెప్పించిందని కూడా చెబుతున్నారు. ఈ సినిమాలో విష్ణుపై ఉన్న సానుభూతి, కథపై ఉన్న నమ్మకం కారణంగా చాలా మంది రెమ్యూనరేషన్ తీసుకోకుండా నటించినట్టు వార్తలు వస్తున్నాయి. ఇది నిజమే అయితే, ఇండియన్ సినిమాలలో ఇదొక అరుదైన సంఘటనగా చెప్పుకోవచ్చు. వందల కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ప్రాజెక్టులో స్టార్ నటులు వాలంటరీగా పనిచేయడమంటే, ఇది కథపై వారికి ఉన్న నమ్మకానికి, మంచు విష్ణుపై ఉన్న గౌరవానికి నిదర్శనంగా భావించవచ్చు. ఈ చిత్రం, శైవ భక్తి పురాణాల్లో ప్రసిద్ధుడైన కన్నప్ప జీవిత ఆధారంగా రూపొందుతోంది. ప్రముఖ వీఎఫ్ఎక్స్ కంపెనీలు ఈ సినిమా కోసం పనిచేయడంతో , విజువల్‌గా ఇది గ్రాండ్‌గా కనిపిస్తుంది. 'కన్నప్ప'లో భాగమైన స్టార్ నటులు చాలా మంది రెమ్యూనరేషన్ తీసుకోలేదన్న వార్తలు ఫిల్మ్ వర్గాల్లో హల్‌చల్. స్నేహ భావం, కథపై నమ్మకం, విష్ణుపై గౌరవం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రచారం. ఎవరూ డబ్బుల కోసం కాదు%ౌ% మనసుపెట్టి పని చేస్తున్నారు" అంటూ విష్ణు సినిమా రిలీజ్‌కి ముందు వెల్లడించారు. డార్లింగ్ ప్రభాస్ ఈ సినిమా కోసం ఒక్క రూపాయి రెమ్యూనరేషన్ కూడా తీసుకోలేదట. మోహన్ లాల్ ఈ చిత్రానికి ఒక్క రోజు మాత్రమే కాల్షీట్స్ ఇచ్చారు. అందుకు ఒక్క రూపాయి కూడా రెమ్యూనరేషన్ తీసుకోలేదట. శివుడి పాత్రలో కనిపించిన అక్షయ్ కుమార్.. రూ.6 కోట్లు పారితోషికం తీసుకున్నట్టు తెలుస్తుండగా, కాజల్, శరత్ కుమార్, బ్రహ్మానందం వంటి స్టార్స్ అతిథి పాత్రలలో కనిపించినందుకు ఒక్కొక్కరు కోటి రెమ్యూనరేషన్ తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కొందరు అసలు రెమ్యూనరేషన్ తీసుకోపోగా, మరి కొందరు మాత్రం తక్కువ రెమ్యూనరేషన్ తీసుకున్నారని



Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com